తొలివార్త

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

తెలుగు దిన పత్రిక

www.epaper.tolivaartha.com



ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 181 శుక్రవారం 06 - 11 - 2026 వెల : 4/- పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial

నవంబర్ 15లోగా గ్లోబల్

సమ్మిట్ ప్రణాళిక సిద్ధం చేయాలి

- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్
- ప్రతి అంతర్జాతీయ ప్రతినిధికి ప్రత్యేక లైజనింగ్ అధికారి నియామకం
- సమ్మిట్‌లో భద్రతకు అత్యంత ప్రాధాన్యత.. పటిష్ట ఏర్పాట్లు చేయాలి
- పర్యాటక, విద్యా రంగాల ప్రగతిని ప్రపంచానికి పరిచయం చేయాలి
- వాతావరణ మార్పులపై ప్రత్యేక చర్చలు నిర్వహించాలని సూచన
- ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆహ్వానం
- ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో దీపావళి వేడుకల్లో పాల్గొనాలని పిలుపు



తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 05 :

తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అధికారులను ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్‌కు హాజరయ్యే ప్రతి ప్రతినిధికి ప్రత్యేకంగా ఒక లైజనింగ్ అధికారిని నియమించాలని సీఎం సూచించారు.విమానాశ్రయానికి ప్రతినిధులు చేరుకున్న వెంటనే రిజిస్ట్రేషన్, పాస్‌ల జారీ ప్రక్రియ పూర్తి చేయాలని సమావేశానికి ముందుగానే వారికి అవసరమైన పూర్తి సమాచారాన్ని అందించాలని స్పష్టం చేశారు. ప్రతి విభాగానికి ప్రత్యేక అధికారితో పాటు భద్రతా అధికారిని నియమించాలని రేవంత్ రెడ్డి ఆదేశించారు. సమ్మిట్ నిర్వహణలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలు, చారిత్రక కట్టడాలు, ప్రకృతి అందాలను - మిగతా 2 లో

బీసీ సంఘాల భవనాలకు

భారీగా నిధులు



- హైదరాబాద్‌లో 38 బీసీ కుల సంఘాల భవనాలకు నిధులు
- ఆత్మగౌరవ భవనాల నిర్మాణం కోసం రూ. 88.50 కోట్లు మంజూరు
- ఏడాదిలోగా నిర్మాణాలు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యం
- నిర్మాణాల్లో జాప్యం జరిగితే సంఘాలదే బాధ్యత అని మంత్రి పొన్నం హెచ్చరిక

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 05 :

వెనుకబడిన తరగతుల (బీసీ) సంక్షేమం దిశగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లో 38 బీసీ కుల సంఘాల కోసం 'ఆత్మగౌరవ భవనాల' నిర్మాణానికి రూ. 88.50 కోట్లు మంజూరు చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ - మిగతా 2 లో



'ఆర్ఆర్ ట్యాక్స్' నిజమే

అయితే చర్యలేవి?

- మోదీ, షాలకు కేటీఆర్ ప్రశ్న
- ఆర్ఆర్ ట్యాక్స్‌పై కేటీఆర్ మరోసారి విమర్శలు
- చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారని ఆరోపణ
- బిల్డర్లు, డెవలపర్లకు విషయం తెలుసన్న కేటీఆర్

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 05 :

తెలంగాణ రాజకీయాల్లో 'ఆర్ఆర్ ట్యాక్స్' వ్యవహారాన్ని మరోసారి తెరపైకి తెచ్చారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. ఈ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ అగ్రనేతలు ఆరోపణలు చేస్తున్నారే తప్ప చర్యలు ఎందుకు తీసుకోవడం - మిగతా 2 లో

ధైర్యం ఉంటే ప్రధానికి అధికారికంగా లేఖ రాయండి



- రాహుల్‌కు అమిత్ షా కౌంటర్
- రాహుల్ గాంధీపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా విరుచుకుపడ్డారు
- చిత్తశుద్ధి ఉంటే ప్రధానికి అధికారికంగా లేఖ రాయాలని సూచించారు

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 05 :

ఎస్ఐఆర్, ఈవీఎంల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ చర్చకు రావాలంటూ లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విసిరిన సవాల్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. రాహుల్‌కు నిజంగానే చర్చించాలనే చిత్తశుద్ధి, ధైర్యం ఉంటే ప్రధానమంత్రికి అధికారికంగా లేఖ రాయాలని సూచించారు. ఎస్ఐఆర్, ఈవీఎంలు, చొరబాటుదారుల అంశాలపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.హరియాణాలోని కర్నాల్‌లో బీజేపీ నిర్వహించిన 'లోక్‌తంత్ర బచావో, అరాజకత హఠావో' యాత్రలో అమిత్ షా ప్రసంగించారు. పార్లమెంట్‌ను సజావుగా - మిగతా 2 లో

అదుపులోకి తీసుకున్నప్పటి నుంచే

24 గంటల లెక్క

- అరెస్ట్ పై పోలీసులకు సుప్రీంకోర్టు కీలక సూచన!
- వాస్తవ నిర్బంధ సమయం నుంచే 24 గంటల లెక్క
- అధికారిక అరెస్టు నమోదు సమయం ప్రాతిపదిక కాదన్న సుప్రీం
- ప్రయాణ సమయాన్ని మాత్రమే మినహాయించాలని సూచన
- గడువు దాటితే వెంటనే విడుదల చేయాలని స్పష్టీకరణ
- అసలు నిర్బంధ సమయాన్ని మేజిస్ట్రేట్ నమోదు చేయాలని సూచన



తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 05 :

అరెస్టు చేసిన వ్యక్తిని 24 గంటల్లోగా మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచాలన్న రాజ్యాంగ నిబంధనపై సుప్రీంకోర్టు కీలక వివరణ ఇచ్చింది. పోలీసులు అధికారికంగా అరెస్టు నమోదు చేసిన సమయం నుంచి కాకుండా.. వాస్తవంగా నిర్బంధించిన - మిగతా 2 లో




డోర్లు మూస్తేనే ఆర్టీసీ

బస్సు ముందుకు!

- ప్రవళిక మృతితో అన్ని బస్సులకు డోర్లు తప్పనిసరి చేసిన ఆర్టీసీ
- డోర్లు మూసిన తర్వాతే బస్సులు కదలాలని ఆదేశాలు
- డోర్లు లేని బస్సులకు వెంటనే తలుపులు ఏర్పాటు చేయాలని సూచన

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 05 :

మహిళా కండక్టర్ ప్రవళిక మృతి తెలంగాణ ఆర్టీసీలో కీలక మార్పుకు దారితీసింది. ప్రయాణికుల భద్రతతో పాటు సిబ్బంది రక్షణకు సంస్థ కొత్త నిబంధన తీసుకొచ్చింది. ఇకపై ఆర్టీసీ ఆధ్వర్యంలో నడిచే అన్ని బస్సులకు తప్పనిసరిగా - మిగతా 2 లో



అమెరికాతో డీల్‌పై భారత్ ఆచితూచి అడుగులు

- కలిసిరానున్న ఎన్నికల ఫలితాలు!
- అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై భారత్‌కు తగ్గిన తొందర
- రిపబ్లికన్లకు పట్టు తగ్గడంతో సుంకాల విషయంలో కలిసి రావొచ్చని అంచనా
- ఈ పరిణామం భారత ఆర్థిక వ్యవస్థకు సానుకూలమన్న ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్
- ఇకపై అదనపు సుంకాలు విధించాలంటే సెక్షన్ 301, 232 కింద విచారణలు తప్పనిసరి
- దీంతో భారత్‌కు అకస్మాత్తుగా సుంకాల షాక్ తగిలే ప్రమాదం తగ్గుతుందని అంచనా



తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 05 :

అమెరికాతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకోవాలన్న భారత్ తొందర తగ్గిందని ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ తాజా నివేదిక వెల్లడించింది. అమెరికా మధ్యంతర ఎన్నికల్లో రిపబ్లికన్లు కాంగ్రెస్‌పై పూర్తి ఆధిపత్యం కోల్పోవడంతో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ కొంత తగ్గిందని విశ్లేషించింది. దీంతో భారత్‌పై సుంకాల విషయంలో ఆకస్మిక ఒత్తిళ్లు తగ్గే అవకాశం ఉందని పేర్కొంది. - మిగతా 2 లో



పులివెందుల ఎర్రిపల్లెలో పెట్రోల్ బాంబులతో దాడులు

- పులివెందుల ఎర్రిపల్లె పోలింగ్ కేంద్రం వద్ద తీవ్ర ఉద్రిక్తత
- వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య వాగ్వాదం, ఘర్షణ
- ఇరు వర్గాలను చెదరగొట్టి, భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు

తొలివార్త,అమరావతి, నవంబర్ 05 :

కడప జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ తీవ్ర ఉద్రిక్తతల మధ్య సాగుతోంది. పులివెందుల నియోజకవర్గంలో హింసాత్మక ఘటనలు చోటుచేసుకున్నాయి. పులివెందుల మండలం ఎర్రిపల్లెలోని పోలింగ్ బూత్ వద్ద పరిస్థితి అదుపుతప్పి, పెట్రోల్ బాంబుల దాడుల వరకు వెళ్లింది.వివరాల్లోకి వెళ్తే, ఎర్రిపల్లెలోని పోలింగ్ కేంద్రం వద్దకు పెద్ద సంఖ్యలో వైసీపీ కార్యకర్తలు చేరుకున్నారు. వారు పోలింగ్ - మిగతా 2 లో

ముగిసిన 'పరిషత్' ఎన్నికల పోలింగ్

- 7న ఫలితాలు
- రాష్ట్రంలోని 582 జడ్పీటీసీ, 7,767 ఎంపీటీసీ స్థానాలకు మొత్తం 21,012 మంది అభ్యర్థులు పోటీ చేశారు
- చెదురుమదురు ఘటనలు మినహా ప్రశాంతంగా సాగిన ప్రక్రియ
- ప్రాథమిక అంచనాల ప్రకారం 65--68% పోలింగ్ నమోదు
- నవంబర్ 7న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి
- స్ట్రాంగ్ రూమ్‌లకు బ్యాలెట్ బాక్సుల తరలింపు



తొలివార్త,అమరావతి, నవంబర్ 05 :

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల సమరంలో కీలక ఘట్టమైన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా గురువారం ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. కొన్ని ప్రాంతాల్లో వర్షం కారణంగా ఉదయం పోలింగ్ మందకొడిగా సాగినా, మధ్యాహ్నం నుంచి ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. చెదురుమదురు ఘర్షణలు, వాగ్వాదాలు మినహా పోలింగ్ ప్రక్రియ చాలా వరకు ప్రశాంతంగా ముగిసింది. సాయంత్రం 5 గంటల సమయానికి క్యూలైన్లలో ఉన్న ఓటర్లందరికీ అధికారులు ఓటు వేసే అవకాశం కల్పించారు.మధ్యాహ్నం 3 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 58.55% పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. పోలింగ్ ముగిసే సమయానికి ఈ శాతం - మిగతా 2 లో

తిరుమల లడ్డూ కేసు

విచారణ ఏపీలోనే



- బదిలీ పిటిషన్ కొట్టివేసిన సుప్రీంకోర్టు
- తిరుపతి లడ్డూ నెయ్యి కల్తీ కేసు విచారణపై సుప్రీం కీలక నిర్ణయం
- కేసును ఏపీ నుంచి బదిలీ చేయాలన్న పిటిషన్ కొట్టివేత
- ప్రస్తుత దశలో బదిలీ అవసరం లేదని స్పష్టం చేసిన ధర్మాసనం

తొలివార్త,అమరావతి, నవంబర్ 05 :

తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి కేసుకు సంబంధించిన విచారణను ఆంధ్రప్రదేశ్ వెలుపలకు బదిలీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ కేసు విచారణను మరో రాష్ట్రానికి మార్చాలని నిందితుల్లో ఒకరు దాఖలు చేసిన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం - మిగతా 2 లో

2 తొలివార్త శుక్రవారం 06 - 11 - 2026

సంపాదకీయం

‘మధ్యంతర’ భంగపాటు!



తానెంచుకున్న ప్రజాస్వామ్య పథంనుంచి పక్కకు జరిగేది లేదని, నియంత పోకడలకు ఇక్కడ తావు లేదని అమెరికా ముక్తకంఠంతో అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు సందేశంపంపింది. ఏ మధ్యంతరమైనా అధ్యక్షుడికి చేదు అనుభవాన్నే మిగులుస్తుంది. కానీ ఈసారి ఉత్తర, దక్షిణాలూ... తూర్పు, పడమరలనే తేడా లేదు. అన్నిచోట్లా రిపబ్లికన్లకు ఎదురు గాలే. చాన్నాళ్ల తర్వాత సెనేట్, ప్రతినిధుల సభలు రెండూ డెమాక్రాట్ల ఆధిపత్యంలోకి వచ్చేశాయి. ఈ భంగపాటు గురించి సర్వేలు నాలుగైదు నెలలుగా జోస్యం చెబుతూనే ఉన్నాయి. కానీ ఈ స్థాయిలో రిపబ్లికన్‌లు తుడిచిపెట్టుకుపోతారని ఎవరూ ఊహించలేకపోయారు.ఎప్పుడూ ఆ పార్టీకే ఆధిక్యత ఉండే కాన్సాస్, అయోవా, టెక్సాస్, ఒహాయో, మెయిన్, నార్త్ కరోలినా, సౌత్ కరోలినా సెనేట్ స్థానాలు డెమోక్రాట్ల ఒళ్లో వాలాయి. కాన్సాస్‌లో 1932 తర్వాత ఒక డెమాక్రాట్ సెనేట్ స్థానాన్ని గెల్చుకోవటం ఇదే తొలిసారి. సౌత్ కరోలినా వందేళ్ల చరిత్రలో తొలిసారి ఆ పార్టీ సెనేట్ స్థానాన్నిదక్కించుకుంది. టెక్సాస్ సెనెటర్‌గా డెమాక్రాట్ గెలవటం 38 ఏళ్లలో ఇది తొలిసారి. జార్జియా, మిషిగన్‌లలో సైతం ఈసారి డెమోక్రాట్లు నువ్వా నేనా అన్న రీతిలో పోటీపడి గెల్చుకున్నారు. నాలుగు స్థానాలున్న అయోవాలో మూడు ఆ పార్టీ ఖాతాలోనే పడ్డాయి. టెక్సాస్‌లో సెనేట్ స్థానంతోపాటు ప్రతినిధుల సభ స్థానం కూడా డెమాక్రాట్ల కైవస మయ్యాయి. రిపబ్లికన్లకు పట్టుండే మిషిగన్‌లో తొలిసారి అబ్దుల్ సయీద్ అనే ముస్లిం విజయం సాధించటమైనా... మిన్నెసోటాలో మొట్టమొదటిసారి మూలవాసీ పెగ్గీ ఫానగాన్ అనే అమెరికన్ మహిళ సెనెటర్ కావటమైనా అసాధారణం.మధ్యంతర పోరులో ట్రంప్‌కు భంగపాటు కలగటం ఇది రెండోసారి. తొలి ఏలుబడిలో 2018 ఎన్నికల్లోనూ ఇదే జరిగింది. కానీ అప్పట్లో ప్రతినిధుల సభలో ఎదురుదెబ్బ తగిలినా, సెనేట్‌లో రిపబ్లికన్లు ఆధిక్యత సాధించారు. ఇప్పుడు రెండుచోట్లా దీనావస్థలో పడ్డారు. ఇదంతా స్వయంకృతం. ఆయన సైనిక దుస్సాహసాలు అమెరికాను కుంగదీశాయి. ఇరాన్ యుద్ధంతో ఇంధనం రేట్లు ఆకాశాన్నంటాయి. నిత్యావసరాల ధరలూ అంతే. వెనిజులా అధ్యక్షుడు మదురో, ఆయన భార్యనూ కిడ్నాప్ చేయించారు. వారిపై బూటకపు కేసులు పెట్టి విచారణ తతంగాన్ని నడుపుతున్నారు. అక్కడి ముడిచమురును ఏకపక్షంగా స్వాధీనం చేసుకోవడానికి రంగం సిద్ధం చేశారు. రాష్ట్రాల హక్కుల్ని హరించటం, పౌరస్వేచ్ఛకు ప్రతిబంధకాలు కల్పించటం, జాతి విద్వేషాలు రెచ్చగొట్టడం మెజారిటీ అమెరికన్లు మెచ్చలేదు. ప్రపంచ దేశాల్ని సుంకాలతో బెదిరించి దారికి తెచ్చుకునే ప్రయత్నాలు చేయడం పౌరులకు మింగుడుపడలేదు. అధ్యక్షుడిగా తనకు పరిమితులుంటాయన్న స్పృహ ఆయనకు ఏనాడూ లేదు.అధ్యక్ష పీఠాన్ని అధిరోహించినవారు పాత యూరోపియన్ పాలకుల మాదిరినియంతలు కారాదన్న సంకల్పంతో అమెరికన్ ప్రజాస్వామ్య నిర్మాతలు తగిన నిరోధక వ్యవస్థల్ని ఏర్పాటుచేశారు. అయితే ట్రంప్ వచ్చాక అవన్నీ చతికిలబడినట్టు కనబడేసరికి అందరూ భయపడ్డారు. కానీ సరైన సమయంలో అవి శక్తిమంతంగా పనిచేశాయి. ‘వాటర్‌గేట్’ కుంభకోణం అప్పట్లో ఆగ్రహావేశాలు రగిల్చిన స్థాయిలోనే ట్రంప్ కుటుంబ అవినీతి పోకడలు కూడా పౌరుల్లో ఏవగింపు తీసుకొచ్చాయి. టెక్సాస్‌నుంచి ఒహాయో వరకూ... మెయిన్ నుంచి సౌత్ కరోలినా వరకూ ఓటర్లు తమ తీర్పు ద్వారా విస్పష్టంగా ట్రంప్‌ను శిక్షించారు.కానీ వెంటనే అమెరికాలో మారేదేమీ ఉండదు. అర్థరహిత యుద్ధాలను కొనసాగించ టానికి, ఎప్పటిలాగే అయోమయ విదేశాంగ విధానాన్ని పాటించటానికి ఆయనకుఅడ్డంకులుండవు. ఆంతరంగిక వ్యవహారాలవరకూ ఆయన ఈ రెండేళ్లూ లేమ్ డక్ (శక్తిరహిత) అధ్యక్షుడిగా మిగిలిపోతారు. వైట్‌హౌస్‌పై ఉభయ సభలూ గట్టి నిఘా వేస్తాయి. ‘అభిశంసన’ భూతం ఆయన్ను వెంటాడుతుంది. అయితే ఈ గెలుపు బలుపు అనుకుంటే డెమాక్రాట్లు దెబ్బతింటారు. ఎన్నికల సరళి చూస్తే ఇప్పటికీ గ్రామాల్లోనూ,ఓ మాదిరి పట్టణాల్లోనూ ట్రంప్ హవా తగ్గలేదు. చిన్నా చితకా పనులు చేసుకునేవారూ, కార్మికులూ ఇంకా ఆయన వెన్నంటే ఉన్నారు. డెమాక్రాట్లు ఈ వర్గాల ఆదరాభిమానాల్ని పొందటానికి వచ్చే రెండేళ్లూ కృషి చేయకపోతే ఈ గెలుపు కెరటం నిలబడదు.

పులివెందుల ఎర్రిపల్లెలో పెట్రోల్ బాంబులతో దాడులు



మొదటిపేజీ తరువాయి - బూత్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా, విధుల్లో ఉన్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఇదే సమయంలో అక్కడున్న టీడీపీ శ్రేణులకు, వైసీపీ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం మొదలైంది.చూస్తుండగానే మాటల యుద్ధం ముదిరి, ఇరు వర్గాలు ఒకరిపై ఒకరు దాడులకు దిగాయి. పెట్రోల్ బాంబులు, రాళ్లు విసురుకోవడంతో అక్కడ భయానక వాతావరణం నెలకొంది. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా పోలింగ్ కేంద్రం వద్ద భారీగా బలగాలను మోహరించి, కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఈ ఘటనతో జిల్లాలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పోలింగ్‌పై ఆందోళన నెలకొంది.

తిరుమల లడ్డూ కేసు విచారణ ఏపీలోనే



మొదటిపేజీ తరువాయి - కొట్టివేసింది. ప్రస్తుత దశలో కేసును బదిలీ చేయాల్సినంత బలమైన కారణాలు కనిపించడం లేదని స్పష్టం చేసింది.ఈ కేసులో నిందితుడిగా ఉన్న మహారాష్ట్రకు చెందిన వ్యాపారవేత్త, మాల్గంగా మిల్క్ అండ్ అగ్రో ప్రొడక్ట్స్ ఎండీ మచీంద్ర శాంతారాం లంకే ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. ఏపీలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఈ కేసుపై రాజకీయ వ్యాఖ్యలు చేస్తున్నారని, దీనివల్ల నిష్పక్షపాత విచారణకు ప్రతికూల వాతావరణం ఉందని పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే కోర్టుకు తెలిపారు.దీనిపై స్పందించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్... “మా ఆదేశాలతో వారందరినీ మౌనంగా ఉండేలా చేశాం. ఏదైనా జరిగితే మీరు మా వద్దకు రావచ్చు” అని వ్యాఖ్యానించారు. తాము గతంలో ఆదేశాలు ఇచ్చిన తర్వాత కూడా రాజకీయ నేతలు వ్యాఖ్యలు చేశారా? అని ధర్మాసనం ప్రశ్నించింది. కేసు బదిలీకి తగిన కారణాలు లేవని పేర్కొంటూ, పిటిషన్‌ను కొట్టివేస్తున్నట్లు ధర్మాసనం ప్రకటించింది. దీంతో ఈ కేసు విచారణ ఇకపై ఆంధ్రప్రదేశ్‌లోనే కొనసాగనుంది.

ముగిసిన ‘పరిషత్’ ఎన్నికల పోలింగ్



మొదటిపేజీ తరువాయి - 65 నుంచి 68 శాతం మధ్య ఉండవచ్చని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. రాయలసీమ, కోస్తాంధ్రలోని పలు జిల్లాల్లో ఓటర్లు ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొనగా, కొన్ని గిరిజన, తీర ప్రాంతాల్లో పోలింగ్ శాతం కాస్త తక్కువగా నమోదైనట్లు సమాచారం. ఈ ఎన్నికల బరిలో నిలిచిన సుమారు 21,012 మంది అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది.రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 659 జడ్పీటీసీ స్థానాలకు గాను 77 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 9,821 ఎంపీటీసీ స్థానాలకు గాను 2,051 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు ఈరోజు పోలింగ్ నిర్వహించారు. పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగానే సాగినప్పటికీ, పల్నాడు, అనంతపురం, చంద్రగిరి, ఎన్టీఆర్ జిల్లాల్లోని కొన్ని పోలింగ్ కేంద్రాల వద్ద వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య తీవ్ర వాగ్వాదాలు, తోపులాటలు చోటుచేసుకున్నాయి. కొన్ని చోట్ల పెట్రోల్ బాంబులతో దాడులు జరిగాయి. కొన్ని చోట్ల ఇరువర్గాలు కర్రలు, రాళ్లతో దాడులకు దిగడంతో స్వల్ప ఉద్రిక్తత నెలకొంది. అయితే, సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనల వల్ల పోలింగ్‌కు పెద్దగా అంతరాయం కలగలేదు.పోలింగ్ ముగిసిన వెంటనే అధికారులు పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు సీళ్లు వేసి, కట్టుదిట్టమైన భద్రత నడుమ వాటిని స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు. ఏవైనా కేంద్రాల్లో తీవ్రమైన అవకతవకలు జరిగినట్లు నిర్ధారణ అయితే, నవంబర్ 6న అక్కడ రీ-పోలింగ్ నిర్వహించే అవకాశం ఉంది. షెడ్యూల్ ప్రకారం, నవంబర్ 7వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టి, అదే రోజు ఫలితాలను ప్రకటించనున్నారు. ఈ ఫలితాల ఆధారంగా నవంబర్ 11, 12 తేదీల్లో ఎంపీపీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌ల ఎన్నికలు జరగనున్నాయి. దీంతో స్థానిక ప్రజాప్రతినిధుల ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.

ధైర్యం ఉంటే ప్రధానికి అధికారికంగా లేఖ రాయండి

మొదటిపేజీ తరువాయి -

నడవనివ్వకుండా బయట రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరిగితే సరిపోదని, ప్రవర్తన కూడా రాజ్యాంగబద్ధంగా ఉండాలని రాహుల్ గాంధీకి హితవు పలికారు. పార్లమెంట్‌లో చర్చలకు సహకరించకుండా వాకౌట్లు చేయడం, ఆందోళనలకు దిగడం కాంగ్రెస్ సంస్కృతిగా మారిందని విమర్శించారు. మృతుల పేర్లతో పాటు మూడు కోట్ల మంది బంగ్లాదేశ్ చొరబాటుదారులు, రోహింగ్యాల బోగస్ ఓట్లను ఎన్నికల సంఘం తొలగిస్తుంటే రాహుల్ గాంధీకి ఎందుకు అభ్యంతరమని ప్రశ్నించారు. చొరబాటుదారులే కాంగ్రెస్‌కు ఓటు బ్యాంకుగా ఉన్నారని, అందుకే ఓటర్ల జాబితా ప్రక్షాళనను అడ్డుకునేందుకు ‘ఓట్ల చోరీ’ అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. దేశ పౌరులకు మాత్రమే ఓటు హక్కు ఉండాలని, చొరబాటుదారుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తప్పనిసరిగా తొలగించాలని అమిత్ షా పేర్కొన్నారు.ప్రజాస్వామ్యంలో పార్లమెంట్ చర్చలకు అత్యున్నత వేదిక అని అమిత్ షా అన్నారు. అలాంటి వేదికలో కీలక అంశాలపై చర్చించకుండా కాంగ్రెస్ అడ్డంకులు సృష్టిస్తోందని విమర్శించారు. పార్లమెంట్‌ను పనిచేయనివ్వకుండా బయట వీధుల్లో ఆందోళనలు చేస్తూ అరాచకాన్ని ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. 80 ఏళ్ల ప్రజాస్వామ్యం తమ మోసాలకు లొంగిపోతుందని కాంగ్రెస్ భావిస్తోందా అని ప్రశ్నించారు. పార్లమెంట్, శాసనసభలు, గ్రామాలు, పొలాల్లోనూ బీజేపీ కాంగ్రెస్‌కు తగిన సమాధానం ఇస్తుందని వ్యాఖ్యానించారు. ప్రజలను సమీకరించి ఆందోళనలు చేయాలని కాంగ్రెస్ భావిస్తే, ఎదుర్కొనేందుకు బీజేపీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ‘ప్రజాస్వామ్యాన్ని కాపాడండి, అరాచకాన్ని తొలగించండి’ యాత్ర రాహుల్ గాంధీకి బలమైన సమాధానమని పేర్కొన్నారు.మరోవైపు, హరియాణా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ కూడా కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. ప్రజాస్వామ్యానికి అతిపెద్ద బలం సామాన్య పౌరుడి ఓటు అని అన్నారు. సంపద, పలుకుబడి, ప్రముఖ కుటుంబాల మద్దతు లేకపోయినా, పోలింగ్ బూత్‌లో ప్రతి పౌరుడికి సమాన ఓటు హక్కు ఉంటుందని వివరించారు. ఆ ఒక్క ఓటు రైతుల కష్టం, కార్మికుల ఆకాంక్షలు, యువత భవిష్యత్తు, మహిళల ఆశలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. ఎన్నికల సంఘం నిర్వహించే ఓటర్ల జాబితా సవరణ సాధారణ ప్రక్రియేనని సైనీ అన్నారు. అయితే కాంగ్రెస్ అసత్యాలను ప్రచారం చేస్తూ దేశవ్యాప్తంగా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళలు, యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ దేశం అభివృద్ధి చెందుతోందని బీజేపీ నేతలు పేర్కొన్నారు.కాగా రాహుల్ గాంధీ ప్రధాని మోదీతో బహిరంగ చర్చకు సిద్ధమంటూ చేసిన ఈ వ్యాఖ్య, దేశంలోని 73 శాతం మంది యువత తామిద్దరి మధ్య చర్చను కోరుకుంటున్నారని చెప్పారు. ప్రధాని మోదీ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేదని, కేవలం కీలక దేశీయ అంశాలపై చర్చించడానికి వస్తే చాలని ఆయన పిలుపునిచ్చారు. నిరుద్యోగం, దేశ భద్రత, ఆర్థిక వ్యవస్థ వంటి ప్రజా సమస్యలపై దేశ అగ్రనేతలు ఇద్దరూ ఒకే వేదికపై చర్చించడం ప్రజాస్వామ్యానికి ఎంతో అవసరమని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

అదుపులోకి తీసుకున్నప్పటి నుంచే 24 గంటల లెక్క

మొదటిపేజీ తరువాయి - క్షణం నుంచే లెక్కించాలని స్పష్టం చేసింది. ఒక వ్యక్తి స్వేచ్ఛకు భంగం కలిగించి అదుపులోకి తీసుకున్న సమయమే ఈ గడువుకు ప్రాతిపదిక అని తేల్చిచెప్పింది.త్రిపురలో ఎన్‌డీపీఎస్ చట్టం కింద నమోదైన కేసులో బెయిల్ నిరాకరిస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ నలుగురు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ సందర్భంగా ధర్మాసనం ఈ కీలక తీర్పు వెలువరించింది. జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ అతుల్ ఎస్. చందుర్కర్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు స్పష్టత ఇచ్చింది.రాజ్యాంగంలోని ఆర్టికల్ 22(2) ప్రకారం అరెస్టయిన వ్యక్తిని ప్రయాణానికి అవసరమైన సమయాన్ని మినహాయించి 24 గంటల్లోగా సమీప మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచాలి. మేజిస్ట్రేట్ అనుమతి లేకుండా అంతకుమించి నిర్బంధంలో ఉంచడానికి వీల్లేదు. సోదాలు, స్వాధీనం ప్రక్రియ పూర్తయ్యాక పోలీసులు అధికారికంగా అరెస్టు నమోదు చేసినప్పటి నుంచే 24 గంటల గడువు ప్రారంభమవుతుందని భావించడం చట్టవిరుద్ధమే కాకుండా రాజ్యాంగ విరుద్ధమని ధర్మాసనం వ్యాఖ్యానించింది.వాస్తవంగా నిర్బంధించిన సమయం నుంచి 24 గంటలు దాటినా మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచకపోతే సంబంధిత వ్యక్తిని వెంటనే విడుదల చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ గడువును లెక్కించేటప్పుడు అరెస్టు చేసిన ప్రాంతం నుంచి మేజిస్ట్రేట్ కోర్టుకు చేరుకోవడానికి పట్టే ప్రయాణ సమయాన్ని మాత్రమే మినహాయించాలని స్పష్టం చేసింది.అంతేకాదు, 24 గంటల్లోగా కోర్టు ఎదుట హాజరుపరిచినంత మాత్రాన నిర్బంధం చట్టబద్ధమైనట్లు కాదని ధర్మాసనం తెలిపింది. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్)లోని సెక్షన్ 58 ప్రకారం.. కేసు పరిస్థితులకు అనుగుణంగా నిర్బంధ సమయం సహేతుకంగా ఉండేలా దర్యాప్తు సంస్థలు చూసుకోవాలని పేర్కొంది.నిందితుడిని తమ ఎదుట హాజరుపరిచినప్పుడు అతడి స్వేచ్ఛకు భంగం కలిగించిన అసలు తేదీ, సమయాన్ని మేజిస్ట్రేట్ నమోదు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రాజ్యాంగం నిర్దేశించిన 24 గంటల గడువు పాటించారా? లేదా? అన్నది స్వతంత్రంగా పరిశీలించాలని సూచించింది. నిర్బంధం సహేతుక మైన సమయాన్ని మించిందని భావిస్తే తదుపరి రిమాండ్‌కు అనుమతి నిరాకరించే అధికారం మేజిస్ట్రేట్‌కు ఉంటుందని స్పష్టం చేసింది.

అమెరికాతో డీల్‌పై భారత్ ఆచితూచి అడుగులు

మొదటిపేజీ తరువాయి - ౧

ఈ పరిణామం భారత ఆర్థిక వ్యవస్థకు సానుకూలమని తెలిపింది.అమెరికా గతంలో ప్రకటించిన 18 శాతం సుంకాల విధానం అమల్లోకి రాలేదు. ప్రస్తుతం భారత వస్తువులపై 10 శాతం సెక్షన్ 301 సుంకం మాత్రమే అమలవుతోందని నివేదిక వివరించింది. అంతేకాకుండా, అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం (ఐఈఈపీఏ) ద్వారా ట్రంప్‌కు ఉన్న ఒత్తిడి తీసుకొచ్చే అవకాశం కూడా తగ్గిందని పేర్కొంది. ఇకపై అదనపు సుంకాలు విధించాలంటే సెక్షన్ 301, 232 కింద విచారణలు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపింది. ఈ ప్రక్రియకు ఎక్కువ సమయం పడుతుంది. దీంతో భారత్‌కు అకస్మాత్తుగా సుంకాల షాక్ తగిలే ప్రమాదం తగ్గుతుందని అంచనా వేసింది.అయితే వాణిజ్య రంగంలో అనిశ్చితి పూర్తిగా తొలగిపోలేదని నివేదిక హెచ్చరించింది. ఫార్మా, ఎలక్ట్రానిక్స్ రంగాలపై సెక్షన్ 232 కింద అదనపు సుంకాలు విధించే ప్రమాదం ఉందని పేర్కొంది. రష్యా, ఇరాన్‌తో దౌత్య సంబంధాల్లో ప్రతికూల పరిణామాలు ఎదురైతే.. భారత్ చమురు దిగుమతులపై మళ్లీ ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని తెలిపింది. 2028 ఎన్నికలకు ముందు వినియోగదారులకు ధరల ఉపశమనం కల్పించాల్సిన రాజకీయ అవసరం ట్రంప్‌పై ఉంటుందని విశ్లేషించింది.మరోవైపు అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు తగ్గడం భారత్‌కు ఊరటనిస్తోంది. అక్టోబర్ 2026లో నమోదైన గరిష్ఠ స్థాయిలతో పోలిస్తే బ్రెంట్ క్రూడ్ ధర 19 శాతం తగ్గి బ్యారెల్‌కు 95 డాలర్లకు చేరింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు భారత్ చమురు దిగుమతుల బిల్లు 24 శాతం పెరిగింది. ఈ నేపథ్యంలో ధరల తగ్గుదల విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించనుంది.చమురు ధరలు తగ్గడం, డాలర్ బలహీనపడటం రూపాయి స్థిరత్వానికి దోహదపడతాయని నివేదిక పేర్కొంది. అయితే ఆర్బీఐ వద్ద 239 బిలియన్ డాలర్ల ఫార్వర్డ్ డాలర్ బాధ్యతలు ఉండటంతో రూపాయి మరింత బలపడటానికి పరిమితులు ఉండొచ్చని అంచనా వేసింది. మరోవైపు అమెరికాలో ద్రవ్యోల్బణం అధికంగానే కొనసాగితే వడ్డీ రేట్లు త్వరగా తగ్గకపోవచ్చని తెలిపింది. దీంతో ఆర్బీఐ అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుందని నివేదిక వివరించింది.

నవంబర్ 15లోగా గ్లోబల్ సమ్మిట్ ప్రణాళిక సిద్ధం చేయాలి

మొదటిపేజీ తరువాయి -

అంతర్జాతీయ ప్రతినిధులకు పరిచయం చేసేలా ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. పర్యాటక రంగానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చేలా సమ్మిట్‌లో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని పేర్కొన్నారు. వాతావరణ మార్పులపై గ్లోబల్ సమ్మిట్‌లో ప్రత్యేక చర్చ జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు.తెలంగాణ విద్యా రంగ ప్రగతిని నర్సరీ నుంచి ఆక్స్‌ఫర్డ్ స్థాయి వరకు ప్రతిబింబించేలా విద్యా వ్యవస్థపై సమ్మిట్‌లో చర్చలు ఉండాలని ఆకాంక్షించారు. గ్లోబల్ సమ్మిట్‌కు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా ఆహ్వానించాలని సీఎం సూచించారు. నవంబర్ 15వ తేదీలోగా సమ్మిట్‌కు సంబంధించిన సమగ్ర ఏర్పాట్ల ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులకు గడువు విధించారు. తెలంగాణ ప్రతిష్టను ప్రపంచ వేదికపై మరింత ఇనుమడింపజేసేలా గ్లోబల్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026ను దేశంలోనే అతిపెద్ద పారిశ్రామిక ప్రదర్శనగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేపడుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు.మరోవైపు దీపావళి వేళ ఇందిరమ్మ ఇంట్లో లబ్ధిదారులతో పండుగ జరుపుకుంటానని, లబ్ధిదారుల సొంతింటి సంతోషంలో పాలుపంచుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ఇందిరమ్మ ఇళ్లకు వెళ్లి లబ్ధిదారులతో పండుగ చేసుకోవాలని ఆదేశించారు.

బీసీ సంఘాల భవనాలకు భారీగా నిధులు

మొదటిపేజీ తరువాయి - మంత్రి పొన్నం ప్రభాకర్ వివిధ కుల సంఘాల ప్రతినిధులకు ప్రభుత్వ ఉత్తర్వుల (జీవో) పత్రాలను అందజేశారు. అన్ని కులాల సామాజిక, సాంస్కృతిక, విద్యాభివృద్ధి లక్ష్యంగా ఈ భవనాల నిర్మాణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క సూచనల మేరకు బీసీ ఆత్మగౌరవ భవనాల నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు. గతంలో భూములు కేటాయించినప్పటికీ, కొన్ని పరిపాలనా, సాంకేతిక కారణాల వల్ల నిర్మాణాలు ముందుకు సాగలేదని గుర్తుచేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) సహకారంతో ఇప్పుడు ఆ అడ్డంకులన్నీ తొలగిపోయాయని చెప్పారు. స్థలాలను ‘రెడీ-టు-కన్‌స్ట్రక్ట్’ పద్ధతిలో లేఅవుట్లతో అభివృద్ధి చేశామని, ప్రభుత్వం నిధులు కూడా మంజూరు చేసినందున కుల సంఘాలు తక్షణమే నిర్మాణ పనులు ప్రారంభించాలని సూచించారు.సంవత్సరంలోగా ఈ భవనాల నిర్మాణాలు పూర్తి చేసి బీసీ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. నిర్మాణాలకు అవసరమైన అన్ని అనుమతులను ఇంజనీరింగ్ విభాగం, హెచ్ఎండీఏ సమన్వయంతో ‘సింగిల్ విండో’ విధానంలో జాప్యం లేకుండా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. నిర్మాణాల పురోగతిపై బీసీ సంక్షేమ శాఖ ప్రతినెలా సమీక్ష నిర్వహిస్తుందని తెలిపారు.బీసీ కుల సంఘాలకు కేటాయించిన ప్లాట్లను ప్రభుత్వం వెనక్కి తీసుకుంటుందంటూ వస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని పొన్నం ప్రభాకర్ తేల్చిచెప్పారు. ఈ భూములు బలహీన వర్గాల ఆస్తులని, వాటిని ఏ ప్రభుత్వం వెనక్కి తీసుకోదని భరోసా ఇచ్చారు. కేటాయించిన నిధులతో నిర్ణీత సమయంలోగా భవనాలను పూర్తి చేయాల్సిన బాధ్యత ఆయా సంఘాలపై ఉందని, జాప్యం జరిగితే సంఘాల ప్రతినిధులనే జవాబుదారీ చేస్తామని హెచ్చరించారు.అన్ని బీసీ కుల సంఘాలు సమావేశాలు, జయంతులు, ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు వీలుగా హైదరాబాద్‌లో ఐదు ఎకరాల స్థలంలో ఒక సమగ్ర ‘బీసీ భవన్’ నిర్మించాలనే ప్రతిపాదనను కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రస్తావించారు.

డోర్లు మూస్తేనే ఆర్టీసీ బస్సు ముందుకు!

మొదటిపేజీ తరువాయి - డోర్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. డోర్లు పూర్తిగా మూసిన తర్వాతే బస్సులు కదలాలని ఆదేశించింది. డోర్లు లేని బస్సులను గుర్తించి వెంటనే వాటిని అమర్చాలని అధికారులకు సూచించింది.ఆర్టీసీ పరిధిలోని అన్ని రకాల బస్సులకు ఈ నిబంధన వర్తించనుంది. ఇప్పటివరకు డోర్లు లేకుండా నడుస్తున్న బస్సులను గుర్తించి తక్షణమే తలుపులు ఏర్పాటు చేయాలని సంస్థ ఆదేశించింది. ఇకపై బస్సు బయలుదేరే ముందు డోర్లు మూసి ఉన్నాయో లేదో సిబ్బంది నిర్ధారించుకోవాల్సి ఉంటుంది. ప్రవళిక మృతి నేపథ్యంలో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.మణుగూరు డిపోకు చెందిన మహిళా కండక్టర్ ప్రవళిక విధుల్లో ఉండగా టికెట్ విషయంలో ఓ మహిళా ప్రయాణికురాలితో వివాదం తలెత్తింది. ఈ క్రమంలో ప్రయాణికురాలు ఆమెను బస్సు నుంచి బయటకు నెట్టివేయడంతో ప్రవళిక కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే ఆసుపత్రికి తరలించినా చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన ఆర్టీసీ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.ప్రవళిక కుటుంబాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వం, ఆర్టీసీ సంయుక్తంగా రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేయనున్నట్లు తెలిపారు. ప్రవళిక తల్లికి ప్రభుత్వ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. ఆర్టీసీ ప్రత్యేక పాలసీ ద్వారా మరో రూ.కోటి ప్రమాద బీమా కూడా కుటుంబానికి అందనుంది.

‘ఆర్‌ఆర్ ట్యాక్స్’ నిజమే అయితే చర్యలేవి?



మొదటిపేజీ తరువాయి - లేదని ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను ప్రశ్నించారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రతిసారీ విమర్శలు చేయడం మినహా కేంద్రం చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు.తన ఎక్స్ పోస్టులో కేటీఆర్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో ఏ బిల్డర్‌ను, డెవలపర్‌ను అడిగినా ‘ఆర్‌ఆర్ ట్యాక్స్’ వసూళ్ల గురించి చెబుతారని పేర్కొన్నారు. చదరపు అడుగుకు రూ.200 చొప్పున వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు నిజం కాదా? అని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్ రంగంలో ఈ విషయం అందరికీ తెలిసినప్పుడు కేంద్రంలోని బీజేపీ పెద్దలకు తెలియదా అని నిలదీశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాహుల్ గాంధీ కలిసి ‘ఆర్‌ఆర్ ట్యాక్స్’ పేరుతో కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని ప్రధాని మోదీ, అమిత్ షా ఆరోపిస్తున్నారని కేటీఆర్ అన్నారు. అలాంటప్పుడు ఆ వసూళ్లను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌కు తరచూ వస్తున్న మోదీ, అమిత్ షాలు ఈ అంశంపై బహిరంగంగా విమర్శలు చేయడం తప్ప, తదుపరి చర్యలు తీసుకోవడం లేదని వ్యాఖ్యానించారు.ఆర్‌ఆర్ ట్యాక్స్ వ్యవహారంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య అంతర్గత అవగాహన ఉందని కేటీఆర్ ఆరోపించారు. అందుకే కేంద్ర ప్రభుత్వం ఈ అంశంపై చర్యలకు ముందుకు రావడం లేదని విమర్శించారు. ఆరోపణలు చేయడం, రాజకీయంగా విమర్శలు గుప్పించడం తప్ప ఆ వసూళ్లపై విచారణ జరిపించేందుకు బీజేపీ నేతలు చొరవ చూపడం లేదని అన్నారు.‘ఆర్‌ఆర్ ట్యాక్స్’ అంశంపై ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన సభలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఈ ఆరోపణలను తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం ఖండించింది. దీంతో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఈ అంశం రాజకీయ విమర్శలకు కేంద్రంగా మారింది. అయితే చదరపు అడుగుకు రూ.200 వసూలు చేస్తున్నారన్న కేటీఆర్ ఆరోపణపై స్వతంత్రంగా నిర్ధారితమైన ఆధారాలు ఈ కథనంలో ప్రస్తావించలేదు.

నాగారం, లోతుకుంట, నర్సాయిగూడెంలో
ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

రైతులకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేయాలి: ఎంపీడీఓ జి. జలంధర్ రెడ్డి





వలిగొండ, నవంబర్ 5 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నాగారం, లోతుకుంట, నర్సాయిగూడెం గ్రామాల్లో గురువారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) జి. జలంధర్ రెడ్డి ప్రారంభించారు. వలిగొండ మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఈ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందాలని తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, ప్రతి రైతుకు న్యాయం జరిగేలా అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, ఏపీఎం, ఏఈఓ, మార్కెట్ కమిటీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లను
క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎంపీడీవో

రెడ్లరేపాక, పహిల్వాన్‌పూర్ గ్రామాల్లో పర్యటన





వలిగొండ, నవంబర్ 5 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హులైన లబ్ధిదారులకు ప్రయోజనాలు అందించడమే లక్ష్యంగా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా గురువారం వలిగొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) జి. జలంధర్ రెడ్డి రెడ్లరేపాక, పహిల్వాన్‌పూర్ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఏఈ హౌసింగ్ కిరణ్‌తో కలిసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితి, ప్రస్తుతం వారు నివసిస్తున్న ఇళ్ల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఆయా కుటుంబాల పరిస్థితులను, నివాస గృహాల స్థితిని స్వయంగా పరిశీలించి అవసరమైన వివరాలను సేకరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్ అధికారులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటరు నమోదుకు ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు

అర్హులైన పట్టభద్రులు సద్వినియోగం చేసుకోవాలి తహశీల్దార్



వలిగొండ, నవంబర్ 5 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో అర్హులైన పట్టభద్రులు తమ పేర్లను నమోదు చేసుకునేందుకు వలిగొండ తహశీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తహశీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. 2023 అక్టోబర్ 31వ తేదీ నాటికి డిగ్రీ విద్యార్హత పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఈ ఓటరు నమోదు ప్రక్రియకు అర్హులని పేర్కొన్నారు. స్థానికంగా ఓటు హక్కు కలిగి ఉన్న పట్టభద్రులు తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హెల్ప్‌డెస్క్‌ను సంప్రదించి ఓటరు నమోదుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు. ఓటరు నమోదు విధానం, దరఖాస్తు ప్రక్రియ, అవసరమైన వివరాలు, ఇతర సందేహాలపై హెల్ప్‌డెస్క్ ద్వారా సంబంధిత అధికారులు సహాయం అందిస్తారని తెలిపారు. అర్హత కలిగిన పట్టభద్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో పట్టభద్రుల భాగస్వామ్యం కీలకమని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదుపై అవగాహన కలిగి ఉండి, నిర్ణీత విధానంలో తమ పేర్లను నమోదు చేసుకోవాలని తహశీల్దార్ విజ్ఞప్తి చేశారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో
పాముకాటుకు తేలుకాటుకు సిరంజీల కరువు


ఆందోళన వ్యక్తం చేస్తున్న బాధితులు




భద్రాద్రి జిల్లా నవంబర్ 5 (తొలి వార్త) అశ్వాపురం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మండలంలోని కొంతమంది ప్రజలు అనారోగ్యాల బారిన పడి చికిత్స నిమిత్తం కొరకు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లుంటారు. పేదలకు ఉచిత వైద్యం అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రిలో కనీసం ఇంజక్షన్ చేసేందుకు అవసరమైన సిరంజీలు కూడా అందుబాటులో లేకపోవడం ఆసుపత్రికి వెళ్తున్న రోగులకు ఆందోళన కలిగిస్తోంది. అశ్వాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో గత కొంతకాలంగా సిరంజీల కొరత వేధిస్తున్నా, సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పాము కాటు, తేలు కాటు, మరియు కుక్క కాటు, కోతికాటు ఎలుకలు కరిచిన అటువంటి అత్యవసర పరిస్థితుల్లో బాధితులకు తక్షణ వైద్యం అందించాల్సి ఉంటుంది. అలాంటి సమయాల్లో సిరంజీలు అందుబాటులో లేకపోతే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆస్పత్రికి వెళుతున్న రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు బాధితులు మణుగూరు, భద్రాచలం ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోందని, అక్కడ కూడా అవసరమైన వైద్య సామగ్రి అందుబాటులో లేక ప్రైవేట్ ఆసుపత్రులను,ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆరోపిస్తున్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందిస్తామని చెబుతున్న ప్రభుత్వం, క్షేత్రస్థాయిలో కనీస వైద్య సామగ్రిని కూడా అందుబాటులో ఉంచలేకపోతే ఎలా,అని,ప్రశ్నిస్తున్నారు.లిసంబంధిత వైద్య అధికారులు స్పందించేనా?లిఇప్పటికైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డీఎంహెచ్వో, అధికారులు స్పందించి అశ్వాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తక్షణమే సిరంజీలతో పాటు అవసరమైన వైద్య సామగ్రిని సరఫరా,చేయాలని,భవిష్యత్తులో ఇలాంటి కొరతలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

సిరిపురం జడ్పీఎస్ఎస్ 10వ తరగతి విద్యార్థులకు
పరీక్ష ఫీజు చెల్లించిన సామాజిక కార్యకర్త షేక్ లతీఫ్.

కార్యక్రమంలో పాల్గొన్న వైరా వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి.





వైరా నవంబర్ 5 తొలి వార్త. సిరిపురం జడ్పీహెచ్ఎస్ పదవ తరగతి విద్యార్థులకు మరియు గరికపాడు పదవ తరగతి విద్యార్థులకు 43 మంది విద్యార్థులకు పరీక్ష ఫీడ్ చెల్లించిన సామాజిక కార్యకర్త షేక్ లతీఫ్. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి పాల్గొన్నారు. వైరా మండలం సిరిపురం కేజీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు 27 మంది విద్యార్థులకు చెల్లించారు. ఈ కార్యక్రమంలో సిరిపురం కేజీ ప్రధానోపాధ్యాయురాలు సూర్య కుమారి స్కూల్ చైర్మన్ షేక్ బీ జాన్ బి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. గరికపాడు జిల్లా పరిషత్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు 16 మంది విద్యార్థులకు గరికపాడు సర్పంచ్ నాగలక్ష్మి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు స్కూల్ చైర్మన్ గంగిదేవుల తిరుపమ్మ ప్రధానోపాధ్యాయులు రమేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్

సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు.





కొనిజర్ల నవంబర్5 తొలి వార్త. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రామ నరసయ్య నగర్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అమరుల సభకు ముందుగా గ్రామంలోని ఎర్రజెండాలు చేతబట్టి గ్రామంలో ప్రదర్శనగా వెళ్లి సిపిఐ ఎమ్మెల్ మాస్ లైన్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రామ నరసయ్య నగర్ గ్రామ కార్యదర్శి గూగులోత్ శివ అధ్యక్షతన జరిగిన సభలో ముందుగా అమరవీరులకు మౌనం పాటించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ దేశంలోని పేదల కష్టాలు కన్నీళ్లు తొలగించాలని తమ జీవితాలను చేసిన కమ్యూనిస్టు అమరవీరుల ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. గత 86 నుండి పాలకులు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన కారణంగానే పేదలు భరిత పేదలుగా మారుతున్నారని దేశంలో నిరుద్యోగం పేదరికం వలసలు ఆకలి చావులు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గుప్త పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం దేశ సంపదని ప్రజల శ్రమ శక్తిని చౌకబారుగా తాకట్టు పెడుతున్న పాలకులపై పోరాడాలని నక్సల్ బరి శ్రీకాకుళం గోదావరి ఎప్పుడు ఉద్యమాల పోరాటాల స్ఫూర్తితో ప్రజలంతా పోరాడాలనిపించారు. కేంద్రంలోని మోడీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విశ్రమించారని అమరుల పోరాటాల స్ఫూర్తితో నూతన ప్రజాస్వామ్య విప్లవం లక్ష్యంగా విశాల ప్రజానీకాన్ని చైతన్యవంతం చేయాలని అన్నారు. బిజెపి మోడీ ప్రభుత్వం ఈ 12 సంవత్సరాల కాలంలో మూఢనమ్మకాలను పెంచి పోషించి దేవుడు పేరుతో రాజకీయాలు చేస్తూ కుల మతాల మధ్య చిచ్చు పెడుతూ కమ్యూనిస్టులు ముస్లిములను క్రిస్టియన్ ఆదివాసి దళిత గిరిజనులు టార్గెట్ చేస్తూ ప్రశ్నించే వారిని జైల్లో మాయ చేస్తుందని సర్వే ప్రధానంగా దేశంలో జరుగుతున్నటువంటి పరిణామాలను చూసినట్లయితే ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్ దేశంలో ప్రధానంగా 13 కోట్లు 40 లక్షల ఓట్లు తొలగించినటువంటి ఘనత జ్ఞానేశ్ కుమార్ కి దక్కుతుంది. ప్రజాస్వామ్య దేశంలో ఓటే ప్రధానమైనటువంటి ఈ దేశంలో ఓటు హక్కును తొలగించే ప్రక్రియ ఎన్నికల అధికారి జ్ఞానేశ్ కుమార్ మోడీ అమీషా కనుసన్నల్లో జరుగుతున్న ఓటు చోరీపై ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర జరుగుతున్నటువంటి ఆందోళన నిదర్శనం అయినప్పటికీ మోడీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని ఎడల ప్రజా ఉద్యమాల ద్వారా ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ బాస్ లయన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి సిపై పుల్లయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల వెంకటేశ్వర్లు జి.రామయ్య కోయల శీను గూడెం ఝాన్సీ వైరా డివిజన్ కార్యదర్శి షేక్ లాల్మియా పాశం అప్పారావు సీతారాములు లక్ష్మణ్ లక్ష్మీనారాయణ వెంకన్న ఉపేందర్ వీరబాబు వెంకన్న కోటేశ్వరరావు రామకృష్ణ కోటయ్య పిఓడబ్ల్యు జ్యోతి అప్పమ్మ గుగులోత్ పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక లోక్ అదాలత్‌లో రాజీ ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

న్యాయవాదులతో సమన్వయ సమావేశం నిర్వహించిన న్యాయమూర్తులు





రామన్నపేట, నవంబర్ 5 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టానికి సంబంధించిన కేసులను రాజీ మార్గంలో పరిష్కరించేందుకు ఈ నెల 21న ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు న్యాయమూర్తులు తెలిపారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు గురువారం రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థాన ప్రాంగణంలోని సమావేశ మందిరంలో న్యాయవాదులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రామన్నపేట మండల న్యాయ సేవాధికార కమిటీ అధ్యక్షురాలు, సీనియర్ సివిల్ జడ్జి జి. సబిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహణ ఉద్దేశం, ప్రాధాన్యత, కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై న్యాయవాదులకు వివరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ, నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం కింద నమోదైన కేసుల్లో ఇరుపక్షాల మధ్య సయోధ్య కుదిర్చి, రాజీ మార్గంలో కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు న్యాయవాదులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కారమైతే సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు ఇరుపక్షాలకు సత్వర న్యాయం లభిస్తుందని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ఇరుపక్షాలను ప్రోత్సహించాలని, రాజీకి అనుకూలమైన కేసులను గుర్తించి ప్రత్యేక లోక్ అదాలత్‌లో పరిష్కారమయ్యేలా న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఈ నెల 21న నిర్వహించనున్న ప్రత్యేక లోక్ అదాలత్‌ను విజయవంతం చేసేందుకు న్యాయమూర్తులు, న్యాయవాదులు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్. శిరీష, అదనపు జూనియర్ సివిల్ జడ్జి వి. రత్నకుమారి, రెండో తరగతి న్యాయాధికారి డి. సత్తయ్య, రామన్నపేట న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఎం.ఎ. మజీద్‌తో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

మురసు తుఫాను వర్షాలతో నష్టపోయిన రైతుల పంట పొలాలను పరిశీలించిన

డీసీఎంఎస్ మాజీ జిల్లా చైర్మన్ కొత్వాల





భద్రాద్రి జిల్లా నవంబర్ 05 (తొలివార్త): మురసు తుఫానుతో పంటలు నష్టపోయిన అన్నదాతలను ఆదుకునేలా అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను కోరిన, డిసిఎంఎస్ మాజీ జిల్లా చైర్మన్ పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల, శ్రీనివాసరావు, కురిసిన మురసు తుఫాను అకాల వర్షాల కారణంగా పాత పాల్వంచలో విస్తృతంగా పర్యటించిన కొత్వాల – పంటనష్టాన్ని వ్యవసాయ శాఖాధికారులకు చూపించిన కొత్వాల,గత మూడు రోజుల మురసు తుఫాను తో అకాల వర్షాలు పడి పంటలు నష్టపోయిన అన్నదాతలను ఆదుకునేలా వ్యవసాయ శాఖాధికారులు తీవ్రంగా దెబ్బతిన్న పంటల నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని, తద్వారా రైతాంగాన్ని ఆదుకోవాలని పాల్వంచ సొసైటీ అధ్యక్షులు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ పట్టణ పరిధిలోని పాత పాల్వంచలో వర్షపు నీటిలో మునిగి, గింజలు రాలిన వరిపంటను గురువారం వ్యవసాయ శాఖాధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు పడి పాల్వంచ మండలంలోని, పట్టణ పరిధిలోని పలు ప్రాంతాల్లో భారీగా పంటనష్టం జరిగిందని,వరి,పత్తి పంటలు బాగా దెబ్బతిన్నాయని అన్నారు. బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షానికి లిపొట్ట దశలో ఉన్న వరి పైరు నేలవాలి, వరదనీటిలో, మునిగిపోయిందన్నారు. పత్తి వానలో తడిసి నలుపెక్కి బూజు పట్టిందన్నారు, తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఇఓ. జి నరేష్,రైతులు సయ్యద్ వజీర్,వెంగళరావు, యాదయ్య,బేకరి,శ్రీనివాసరావు, గుమ్మడివెల్లి సత్యం, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గుర్రంపోడులో రోడ్డు విస్తరణ పనులు

పనులను స్వయంగా పర్యవేక్షిస్తున్న సర్పంచ్ జాల యాదయ్య..

గ్రామస్తులు, వ్యాపారస్తులు సహకరించాలని విజ్ఞప్తి



గుర్రంపోడు నవంబర్ 05 తొలివార్త: మండల కేంద్రంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీతో ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం చూపే దిశగా రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్రామ అభివృద్ధి, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ పనులను గ్రామ సర్పంచ్ జాల యాదయ్య స్వయంగా క్షేత్రస్థాయిలో ఉండి పర్యవేక్షిస్తున్నారు. పనుల్లో నాణ్యతతో పాటు వేగం ఉండేలా సంబంధిత పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ జాల యాదయ్య మాట్లాడుతూ.. గుర్రంపోడు మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో వాహనాల రాకపోకలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున ముందుగానే ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో రోడ్డు విస్తరణ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. రోడ్డు విస్తరణ పూర్తయితే వాహనాల రాకపోకలకు ఇబ్బందులు తగ్గడంతో పాటు ప్రజలకు, వ్యాపారస్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని అన్నారు.గ్రామ అభివృద్ధి అనేది ఒక్కరి బాధ్యత కాదని, ప్రతి ఒక్కరి సహకారంతోనే సాధ్యమవుతుందని పేర్కొంటూ గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు ఎలాంటి విభేదాలకు తావివ్వకుండా స్వచ్ఛందంగా ముందుకొచ్చి రోడ్డు విస్తరణ పనులకు పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చలమల్ల ఏడుకొండలు, జాల నరసింహ, షేక్ మహబూబ్, పోలేపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

వేపలగడ్డ పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొన్న

గ్రామపంచాయతీ సర్పంచ్ బొల్లి నిరోష

అర్హులైన విద్యార్థులను, ఉద్యోగులను కలిసిన

మండల కాంగ్రెస్ నాయకులు పూలపల్లి సుధాకర్ రెడ్డి

బట్టా విజయ్ గాంధీ ఆధ్వర్యంలో



భద్రాద్రి జిల్లా బూర్గంపాడు నవంబర్ 5 (తొలివార్త) శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాలమేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంజా ప్రవీణ్ దొర నేతృత్వంలో జరిగింది. నల్గొండ--వరంగల్--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు త్వరలోనే జరగనున్న నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులందరూ ఓటరు జాబితాలో “ఫారం -18 ద్వారా” తమ పేర్లను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ప్రతిఒక్కరూ’ప్రజాస్వామ్యంలోతమవంతు బాధ్యతగా ఓటరు నమోదులో పాల్గొని, ఎన్నికల ప్రక్రియలో భాగస్వామి కావాలని పిలుపునిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి, బూర్గంపాడు మాజీ జెడ్పిటిసి విజయ్ గాంధీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బొల్లి నిరోషా సమక్షంలో వేపలగడ్డ పంచాయతీ పరిధిలోని పట్టభద్రులైన పలువురు విద్యార్థులను, ఉద్యోగస్థ లను అర్హులైన పట్టభద్రుల ఓటర్లను కలుస్తూ ఓటు నమోదు ప్రక్రియలో భాగస్వామ్యంలో పాల్గొన్నారు. బట్టా విజయ్ గాంధీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అర్హులైన వారు తమ ఓటరు నమోదు అందరూ పాల్గొని ఓటు హక్కును వినియోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ బొల్లి నిరోషా, బూర్గంపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు పూలపల్లి సుధాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి విజయ్ గాంధీ, వార్డ్ నెంబర్లు, పట్టభద్రులు, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ ఓ సి ద్వారా ముగ్గురు నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం రూ 12 లక్షల ఆర్థిక సహాయం అందజేసిన

ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాద్రి జిల్లా నవంబర్ 5(తొలి వార్త) భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన ముగ్గురు అనారోగ్య బాధితులకు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి, లెటర్ ఆఫ్ క్రెడిట్ ఎల్ఓసి, ద్వారా ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి కి లెటర్ ఆఫ్ క్రెడిట్ ఎల్ఓసి, ద్వారా లేఖలు పంపించారు. ఈ సందర్భంగా భద్రాచలం పట్టణంలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన బోడెపూడి రవి కుమార్ (65) కి గుండె మరియు ఛాతీ సంబంధిత శస్త్రచికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు.అదేవిధంగా భద్రాచలం పట్టణంలోని భగవాన్ దాస్ కాలనీకి చెందిన నక్క రాంబాబు (56)కి ఎడమ మోకాలికి టోటల్ నీ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు రూ.2 లక్షల ఆర్థిక సహాయం మంజూరు చేయాలని కోరారు.అలాగే భద్రాచలం పట్టణంలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన నానవరపు శ్రీనివాసరావు (75) కి గుండె సంబంధిత సమస్యలు, అన్‌స్టేబుల్ ఆంజైనా, కిడ్నీ సంబంధిత సమస్యలు మరియు ఊపిరితిత్తులకు సంబంధించిన ఫైబ్రోసిస్ సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం పొందేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని ముఖ్యమంత్రిని కోరారు. ముగ్గురు బాధితుల ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని, వారి వైద్య చికిత్సకు అవసరమైన మొత్తం రూ.12 లక్షల ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లెటర్ ఆఫ్ క్రెడిట్ ఎల్ ఓ సి, కింద వీలైనంత త్వరగా మంజూరు చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు.నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా, ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారు నిరంతరం కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
www.tolivaartha.com
తెలుగు దిన పత్రిక
www.epaper.tolivaartha.com
శుక్రవారం 06 - 11 - 2026

ప్రాణాలకు తెగించి సహాయక చర్యలు చేపట్టిన ఎన్డీఆర్ఎఫ్ ఎస్డీఆర్ఎఫ్, బృందాలకు అభినందనలు తెలిపిన

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



భద్రాద్రి జిల్లా నవంబర్ 5 (తొలి వార్త) మురసు తుపాను ప్రభావంతో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో ఏర్పడిన వరద పరిస్థితులు, జరిగిన నష్టం, చేపట్టిన సహాయక చర్యలను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం సత్తుపల్లిలోని సింగరేణి అతిథి గృహంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా మంత్రి సత్తుపల్లి మండలం బేతుపల్లి చెరువు వద్దకు వెళ్లి వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు చేపట్టిన సహాయక చర్యలను పరిశీలించారు. ప్రమాదకర పరిస్థితుల్లో చిక్కుకున్న ఎస్డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు మత్స్యకారులను సురక్షితంగా రక్షించడంలో కీలకపాత్ర పోషించిన జిల్లా కలెక్టర్లు, ఎస్పీ, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, పోలీస్, అగ్నిమాపక శాఖల సిబ్బందిని అభినందించారు.దమ్మపేటలో తుపాను ప్రభావంతో దెబ్బతిన్న అలుగు ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. అనంతరం సత్తుపల్లిలో తుపాను ప్రభావంతో ముంపునకు గురైన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పరిశీలించారు.సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, గత 24 గంటల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట నియోజకవర్గ పరిధిలోని అశ్వారావుపేట, దమ్మపేట,ములకలపల్లి మండలాలతో పాటు ఖమ్మం జిల్లాలోని సత్తుపల్లి నియోజకవర్గంలో భారీ వర్షాలు, వరదల కారణంగా ఏర్పడిన పరిస్థితులు, జరిగిన నష్టంపై సమీక్షించినట్లు తెలిపారు.వరదల్లో చిక్కుకున్న మత్స్యకారులను రక్షించేందుకు వెళ్లిన ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సైతం ప్రమాదంలో చిక్కుకున్నప్పటికీ, అధికారులు, ప్రజాప్రతినిధులు, సహాయక బృందాలు రాత్రంతా అవిశ్రాంతంగా శ్రమించి అందరినీ సురక్షితంగా బయటకు తీసుకువచ్చారని తెలిపారు. ఒక్క ప్రాణనష్టం కూడా జరగకుండా సహాయక చర్యలను విజయవంతంగా పూర్తి చేయడం అభినందనీయమని, రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తూ, అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఆదేశించినట్లు తెలిపారు.గతంలో వరదల సమయంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఎస్డీఆర్ఎఫ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసిందని మంత్రి వివరించారు. పోలీస్ శాఖ నుంచి 1,200 మంది, అగ్నిమాపక శాఖ నుంచి 700 మందిని ఎంపిక చేసి మొత్తం 1,900 మందికి ప్రత్యేక శిక్షణ అందించడంతో పాటు సుమారు రూ.260 నుంచి రూ.270 కోట్ల వ్యయంతో ఆధునిక రెస్క్యూ పరికరాలను సమకూర్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడైనా విపత్తు సంభవించినప్పుడు 45 నుంచి 50 నిమిషాల్లో సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరుకునేలా ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈసారి కూడా ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఆధునిక పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ సమన్వయంతో పనిచేసి విలువైన ప్రాణాలను కాపాడాయని ప్రశంసించారు. భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో మైనర్ ఇరిగేషన్ చెరువులకు గండ్లు పడ్డాయని, కొన్ని చెరువుల కట్టలు తెగిపోగా, మరికొన్ని చెరువులు పొంగిపొర్లడంతో కట్టలు దెబ్బతిన్నాయని తెలిపారు. మల్లెపూవు వాగు ఉధృతంగా ప్రవహించడంతో దిగువ ప్రాంతాల్లో వరి తదితర పంటలు దెబ్బతిన్నాయని, వాగుకు ఇరువైపులా సుమారు 200 నుంచి 300 మీటర్ల పరిధిలో పంట నష్టం జరిగినట్లు వివరించారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారులు, వంతెనలు, విద్యుత్ వ్యవస్థలు కూడా పలు ప్రాంతాల్లో దెబ్బతిన్నాయని తెలిపారు. రెండు జిల్లాల కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి వరద నష్టాన్ని వాస్తవికంగా అంచనా వేయాలని మంత్రి ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పంట నష్టాన్ని సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. ఇరిగేషన్, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, వ్యవసాయ, విద్యుత్, తాగునీటి సరఫరా తదితర శాఖల అధికారులు తమ శాఖలకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి రెండు మూడు రోజుల్లో పూర్తి వివరాలతో కూడిన సమగ్ర నివేదికలను ప్రభుత్వానికి సమర్పించాలని ఆదేశించారు. దెబ్బతిన్న చెరువులు, రహదారులు, వంతెనలు, విద్యుత్ వ్యవస్థలతో పాటు ఇతర మౌలిక సదుపాయాల పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని స్పష్టం చేశారు.గత 36 గంటలుగా వరద సహాయక చర్యల్లో నిరంతరం శ్రమించిన ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిలో ఇందిరమ్మ ఇళ్లు లేని వారిని గుర్తించి, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు అందించే అంశాన్ని పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. ఇందుకు సంబంధించి అర్హులైన సిబ్బంది వివరాలను సేకరించి జాబితాలు సిద్ధం చేయాలని రెండు జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.లిజిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, వాతావరణ శాఖ జారీ చేసిన రెడ్ అలర్ట్ హెచ్చరికల నేపథ్యంలో ముందుగానే జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి వివిధ ప్రాంతాల్లో అధికారులను, సిబ్బందిని అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రెవెన్యూ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పోలీస్ తదితర శాఖల అధికారులను క్షేత్రస్థాయిలో మోహరించి గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టినట్లు వివరించారు. అశ్వారావుపేట, దమ్మపేట, ములకలపల్లి ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షాల కారణంగా ఆకస్మిక వరదలు సంభవించి పలు ప్రాంతాల్లో ప్రజలు చిక్కుకుపోయారని తెలిపారు. పొలాలకు వెళ్లిన మహిళ, యువకుడు వరదల్లో చిక్కుకుని చెట్లపై ఆశ్రయం పొందగా, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు డ్రోన్లు, లైఫ్ జాకెట్లు, తాళ్ల సహాయంతో వారిని సురక్షితంగా రక్షించాయని వివరించారు. దమ్మపేటలో ఆలయ దర్శనానికి వెళ్లిన 11 మంది గిరిజనులు వరదల్లో చిక్కుకోగా వారిని కూడా సురక్షితంగా బయటకు తీసుకువచ్చినట్లు తెలిపారు. ప్రాథమిక అంచనా ప్రకారం సుమారు 9 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లు గుర్తించామని, క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం కచ్చితమైన వివరాలతో నివేదిక సమర్పిస్తామని అన్నారు లిఖమ్మం జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర మాట్లాడుతూ, సత్తుపల్లి ప్రాంతంలో వరదల్లో చిక్కుకున్న మత్స్యకారులతో పాటు వారిని రక్షించేందుకు వెళ్లి ప్రమాదంలో చిక్కుకున్న సహాయక సిబ్బందిని కాపాడేందుకు చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్ వివరాలను వెల్లడించారు. సమాచారం అందిన వెంటనే ఎస్డీఆర్ఎఫ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకుని బోట్ల ద్వారా సహాయక చర్యలు ప్రారంభించాయని తెలిపారు. నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరగడంతో బోట్లు అదుపుతప్పి సిబ్బంది కూడా ప్రమాదంలో చిక్కుకున్నప్పటికీ, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగి సమన్వయంతో రక్షణ చర్యలు చేపట్టాయని చెప్పారు. ఫోన్ సిగ్నల్స్, లొకేషన్ ట్రేసింగ్ ఆధారంగా చిక్కుకున్న వారి ఆచూకీ గుర్తించి మోటరైజ్డ్ బోట్ల సహాయంతో సురక్షితంగా బయటకు తీసుకువచ్చినట్లు వివరించారు.లిజిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, వాతావరణ శాఖ ముందస్తు హెచ్చరికల నేపథ్యంలో పోలీస్, డీడీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. గత 30 గంటల్లో అశ్వారావుపేటలో అత్యధికంగా 411 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైందని, దమ్మపేట, ములకలపల్లి సహా పలు ప్రాంతాల్లో 350 మిల్లీమీటర్లకు పైగా వర్షం కురిసిందని వివరించారు. ముందస్తు ప్రణాళికలో భాగంగా ఎస్డీఆర్ఎఫ్ బృందాలను ములకలపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట ప్రాంతాల్లో అందుబాటులో ఉంచామని తెలిపారు. డ్రోన్లు, మోటార్ బోట్లు, ఆధునిక పరికరాల సహాయంతో వరదల్లో చిక్కుకున్న వారి ఆచూకీ గుర్తించి ప్రణాళికాబద్ధంగా రక్షణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.లిఅశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూలి, తన నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ప్రజలు, వ్యవసాయ కూలీలు వరదల్లో చిక్కుకున్నప్పటికీ ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సకాలంలో స్పందించి వారిని రక్షించాయని తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో బోట్లను వినియోగించి వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా కాపాడటం, అభినందనీయమన్నారు. చెరువులు, కాలువల కట్టలు తెగిపోవడం, పంటలు దెబ్బతినడం, రహదారులు, విద్యుత్ స్తంభాలు దెబ్బతినడం వంటి అంశాలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ, అనూహ్యంగా సంభవించిన వరద విపత్తును జిల్లా యంత్రాంగం సమయస్ఫూర్తితో ఎదుర్కొందని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచనలు, అధికారుల సమన్వయంతో రాత్రంతా సహాయక చర్యలు కొనసాగించి వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా రక్షించడం అభినందనీయమన్నారు. స్థానికంగా వాగుల ప్రవాహం, లోతట్టు ప్రాంతాలపై అవగాహన ఉన్న ప్రజలు ప్రాణాలకు తెగించి సహాయక బృందాలకు మార్గనిర్దేశం చేయడం ప్రశంసనీయమని తెలిపారు.ఎన్డీఆర్ఎఫ్ కెప్టెన్ కిరణ్ మాట్లాడుతూలి, వరదల్లో చిక్కుకున్న మత్స్యకారులతో పాటు ప్రమాదంలో చిక్కుకున్న ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బందిని రక్షించేందుకు ప్రత్యేక బృందాలను తరలించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పీ, స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుని చిక్కుకున్న వారి జియో కోఆర్డినేట్స్ ఆధారంగా రక్షణ ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. నీటి ప్రవాహం తీవ్రంగా ఉన్నప్పటికీ తెల్లవారుజామున బోట్లను రంగంలోకి దించి అందరినీ సురక్షితంగా రక్షించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, విద్యుత్ శాఖ ఎస్పీ మహేందర్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, డిపిఓ అనూష, ఉమ్మడి ఖమ్మం జిల్లా సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముసురు తుఫాన్ తో వైరా నియోజకవర్గంలో పంట నష్టం

వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేయాలి.

నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి కట్ట కృష్ణఅర్జునరావు.



వైరా నవంబర్ 5 తొలి వార్త. ముసురు తుఫాన్ ప్రభావంతో వైరా నియోజకవర్గంలో కురిసిన భారీ వర్షాలకు రైతన్న తీవ్రంగా నష్టపోయిందని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్ట కృష్ణ అర్జునరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టం పై సమగ్ర సర్వే నిర్వహించి బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానంగా వరి సాగు అధిక విస్తీర్ణంలో జరుగుతుందని ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో వరి కోత దశకు చేరుకోగా మరికొన్ని ప్రాంతాల్లో గింజ పోసుకునే దశలో ఉందని అన్నారు. ఈ తరుణంలో కురిసిన భారీ వర్షాలకు వరి పొలాలు నీట మునిగి పంట నేలకొరిగిందని చేతికొచ్చే సమయంలో పంట దెబ్బతినడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురి అవుతున్నారని తెలిపారు. ఇప్పటికే ఎల్ఈఓ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారి రైతులకు ముసురు తుఫాన్ మరో పెద్ద దెబ్బగా మారిందని అన్నారు. వారితోపాటు పచ్చిమిరప మొక్కజొన్న రైతును కూడా తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. పత్తి ఏరే దశలో ఉన్న సమయంలో భారీ వర్షాలు కురవడంతో పత్తి తడిసి నాణ్యత దిగుబడి దెబ్బతిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పర్యటించి వరితోపాటు ఇతర పంటలకు జరిగిన నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయాలని కోరారు. నష్టపోయిన ప్రతి రైతును గుర్తించి పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ప్రభుత్వం ఆలస్యం చేయకుండా తగిన పంట నష్టపరిహారం ప్రకటించి రైతులను ఆదుకోవాలని బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు కట్ట కృష్ణ అర్జునరావు ప్రభుత్వాన్ని కోరారు.ం

సారపాక లో మృతుల కుటుంబాలను పరామర్శించిన

సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరామ్ నాయక్





భద్రాద్రి జిల్లా బూర్గంపాడు నవంబర్ 5 (తొలివార్త) ఈ రోజు సారపాక గ్రామం పాతసారపాక లో చోటుచేసుకున్న విషాద సంఘటనలో మరణించిన చెలికాని సాయిబు, పుట్టి కాంతమ్మల పార్థివ దేహాలను గ్రామ సర్పంచ్ గుగులోతు కిషోర్ శివరామ్ నాయక్ గురువారం సందర్శించి, నివాళులర్పించారు. మృతుల భౌతికకాయాలకు నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించిన సర్పంచ్, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని, అన్ని విధాలా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు గ్రామ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కార్మిక వాడల సృష్టికర్త మాజీ మున్సిపల్ చైర్మన్ కీర్తిశేషులు కేం పాండు వర్ధంతిఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

రాష్ట్ర ఓబిసి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 5,తొలి వార్త ప్రతి నిధి. కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర ఓబిసి జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ కుత్బుల్లాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ కార్మిక నాయకుడు కీర్తిశేషులు కేం పాండు వర్ధంతి చింతల్ లో ఘనంగా నిర్వహించారు కేం పాండు విగ్రహానికి పూలమాలలు వేసి నీవాళ్లు అర్పించి ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ కార్మికులు దళిత నాయకులతో కలిసి ఘనంగా నివాళులర్పించి ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ఒకప్పుడు అరణ్య ప్రాంతం కేం పాండు చొరవతో కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ ఉన్నప్పుడు హెచ్ఎంటి కంపెనీ స్థాపించడంలో జీడిమెట్ల షాపూర్ నగర్ కుత్బుల్లాపూర్ పారిశ్రామిక అభివృద్ధి కోసం కె యం పండు ఎనలేని కృషి చేశారు పరిశ్రమలతో పాటు వివిధ రాష్ట్రాలు జిల్లాల నుండి వలస వచ్చిన నిరుపేదలకు గూడు ఉండాలని పేదల పక్షాన నిలబడి నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి కార్మిక వాడలను సృష్టించిన కీర్తిశేషులు కేం పాండు చరిత్ర చాలా గొప్పదని అన్నారు నాటి తరం నాయకులు నేటి తరమునాయకులకు కే యం పండు జీవితం ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు తన కుమారుడు శ్రీ వివేకానంద కుత్బుల్లాపూర్ నియోజక వర్గం శాసన సభ్యునిగా ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజా నాయకునిగా తన తండ్రి ఆశయాలను నెరవేరుస్తున్నందుకు వారికి అభినందనలు అన్నారు కీర్తిశేషులు కేం పండుగారి నిస్వార్థ రాజకీయ సేవ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఉత్బుల్లాపూర్ నియోజక వర్గం ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు హెచ్ఎంటి కృష్ణ గౌడ్ రాష్ట్రీయ దళిత సేన అధ్యక్షులు డాక్టర్ అవి జెమ్స్ శంకర్ కార్మిక నాయకులు దళిత నాయకులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

దివంగత నేత కేఎం.పాండు ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,నవంబర్ 05,తొలి వార్త ప్రతి నిధి. కుత్బుల్లాపూర్ రాజకీయ పితామహుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ స్వర్గీయ కేఎం.పాండు 8వ వర్ధంతిని పురస్కరించుకొని చింతల్‌లోని కేఎం.పాండు మార్గ్ వద్ద నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో ఆయన తనయుడు, బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వర్గీయ కేఎం.పాండువిగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి స్వర్గీయ కేఎం.పాండు చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యాభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుచూపుతో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని గుర్తుచేశారు. అక్షరాస్యతతోనే పేద ప్రజల జీవితాల్లో నిజమైన వెలుగులు నిండుతాయని బలంగా విశ్వసించి, విద్యకు విశేష ప్రాధాన్యతనిస్తూ ఎన్నో కుటుంబాల జీవితాల్లో మార్పునకు కృషి చేసిన మహానేత అని కొనియాడారు.రాజకీయ రంగంలో తనదైన ముద్ర వేసుకున్న కేఎం.పాండు , ఎంతోమందికి రాజకీయంగా అవకాశాలు కల్పిస్తూ, ప్రజాసేవకు మార్గదర్శకంగా నిలిచారని అన్నారు. ఆయన ప్రజాసేవా స్ఫూర్తిని, ఆశయాలను కొనసాగిస్తూ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ పార్టీల నాయకులు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొని స్వర్గీయ కేఎం.పాండు కి ఘనంగా నివాళులర్పించారు.

గీత కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

భద్రాద్రి జిల్లా నూతన గౌడ సంఘం అధ్యక్షుడు అండెం గంగరాజు గౌడ్



అశ్వాపురం నవంబర్ 5 (తొలి వార్త) ఎన్నికల ముందు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన గౌడ సంఘం అధ్యక్షుడు అండెం గంగరాజు గౌడ్ వివరించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గౌడ సోదరులకు ఎస్టీ సర్టిఫికెట్లు మంజూరు చేస్తామని, వరంగల్ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరు పెడతామని, గీత కార్మికులకు మోపెడ్లు అందజేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న గీత,కార్మికులకుప్రభుత్వపరంగా తగిన సహాయ సహకారాలు అందడం లేదన్నారు. తాటి చెట్లు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడి గాయపడినా, ప్రాణాలు కోల్పోయినా బాధిత కుటుంబాలకు తగిన ఎక్స్‌గ్రేషియా, ఆర్థిక భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.గతంలో ప్రభుత్వం కొంతమంది గౌడ కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్లు పంపిణీ చేసిందని, రెండో విడతలో మిగిలిన అర్హులందరికీ అందజేస్తామని బీసీ కార్పొరేషన్, ఎక్సైజ్ శాఖ అధికారులు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అయితే రెండేళ్లు దాటినా పినపాక నియోజకవర్గంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న అనేకమంది గీత కార్మికులకు నేటికీ రక్షణ కిట్లు అందకపోవడం,బాధాకరమన్నారు.పినపాక నియోజకవర్గం పూర్తిగా ఏజెన్సీ ప్రాంత పరిధిలో ఉండటంతో ఇక్కడ అనేకమంది గీత కార్మికులు కల్లుగీత వృత్తి ప్రధాన కారణం కావడంతో వారికి అన్ని విధాలుగా ప్రభుత్వం సౌకర్యాలు కల్పించాలని గంగరాజు గౌడ్ తెలిపారు.

చౌటుప్పల్ ట్రాక్టర్ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా చెవగోని రమేష్ గౌడ్ ఎన్నిక

శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయ ఆవరణలో ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక



చౌటుప్పల్,నవంబర్05 (తొలివార్త): చౌటుప్పల్ శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ట్రాక్టర్ ఓనర్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు.పట్టణంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయ ఆవరణలో ట్రాక్టర్ ఓనర్ అసోసియేషన్ సభ్యుల సమావేశం నిర్వహించారు.కమిటీ గౌరవ సలహాదారులు పూసుకురి యాదగిరి,మెండే బుచ్చయ్య,చెవగోని వెంకటేష్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు ఉడుగు ఇస్తారి ల ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నూతన కమిటీ వివరాలు:

నూతన కమిటీ అధ్యక్షులు గా చేవగోని రమేష్ గౌడ్,ఉపాధ్యక్షులుగా దొనకొండ గోవర్ధన్,చిందం అశోక్, ప్రధాన కార్యదర్శిగా సుర్కంటి నర్సిరెడ్డి,కోశాధికారులుగా ఆరుట్ల లింగస్వామి,ముప్పిడి లింగస్వామి గౌడ్ కార్యనిర్వాహక కార్యదర్శులుగా సరిపల్లి అశోక్, పూసుకురి శీను,బొంగు శివ గౌడ్, ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో సభ్యులు చింతల మధుసూదన్ రెడ్డి,బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి,గుణగోని కృష్ణ,పబ్బతి లక్ష్మయ్య,సుర్కంటి యాదిరెడ్డి,యానాల యాదిరెడ్డి,ఉదరి యాదయ్య,సుర్కంటి శంకర్ రెడ్డి,కొమురెల్లి ఉపేందర్ రెడ్డి,మరుపాక నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు చేవగోని రమేష్ గౌడ్ మాట్లాడుతూ..అసోసియేషన్ అభివృద్ధికి,ట్రాక్టర్ యజమానుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటా బడే జశ్వంత్‌ను పరామర్శించిన

ఎమ్మెల్యే ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి జిల్లా నవంబర్ 5 (తొలి వార్త) పినపాక మండలం గడ్డిగూడెం గ్రామానికి చెందిన బడే జశ్వంత్ అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలుసుకున్న పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు వారి నివాసానికి వెళ్లి జశ్వంత్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.అనారోగ్యానికి సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకొని, ధైర్యంగా ఉండాలని సూచించారు. ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఎలాంటి ఆపద వచ్చినా, కష్టసమయాల్లో వారికి అండగా ఉంటూ వారి సమస్యలను తెలుసుకోవడం, బాధిత కుటుంబాలకు భరోసా కల్పించడం తన బాధ్యతగా భావిస్తానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే,పేర్కొన్నారు.ప్రజాప్రతినిధిగా నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటానని తెలిపారు. జశ్వంత్ త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ తోలెం కళ్యాణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏసుబాబు,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జి. రామనాథం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పేరం వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ పడిగ నాగయ్య, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, జిల్లా దిశా కమిటీ సభ్యుడు, పోట్లపల్లి సర్పంచ్ మద్దెల సమ్మయ్య, ప్రజాప్రతినిధులు తోలెం స్వప్న, అచ్చా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఫాక్స్ సాగర్ సుందరీకరణ పనులతో ఉమా మహేశ్వర కాలనీకి వచ్చే ఇబ్బంది ఏమి లేదు.

ఉమా మహేశ్వర కాలనీ వాసులకు మేము అండగా ఉంటాం

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 05, తొలి వార్త ప్రతి నిధి. ఈరోజు సీఎంసీ కొంపల్లి సర్కిల్ పరిధి ఉమామహేశ్వర కాలనీ లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాక్స్ సాగర్ సుందరీకరణ పనులలో హైడ్రా చేపడుతున్న చర్యల్లో భాగంగా ఉమా మహేశ్వర కాలనీ పరిస్థితిపై వస్తున్న పుకార్లను కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.అనంతరం కాలనీ వాసులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఫాక్స్ సాగర్ సుందరీకరణ పనులతో ఉమా మహేశ్వర కాలనీకి వచ్చే ఇబ్బంది ఏమి లేదని, అనవసరంగా కాలనీ వాసులు భయాందోళనకు గురి కావొద్దన్నారు. ఉమా మహేశ్వర కాలనీ వాసులకు మేము అందుబాటులో ఉండి అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, మాజీ ఎంపీపీ సన్న కవితా శ్రీశైలం యాదవ్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు రియాజుద్దీన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి చెందిన

ఉపేందర్ వైద్య ఖర్చులకు 6 లక్షల ఎల్ ఓ సి, ని అందజేసిన

ఎమ్మెల్యే ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు



భద్రాద్రి జిల్లా నవంబర్ 5 (తొలి వార్త) మణుగూరు మండల పరిధిలోని రామానుజవరం గ్రామానికి చెందిన బొడ్డు ఉపేందర్ వైద్య చికిత్స నిమిత్తం రూ.6 లక్షల విలువైన ఎల్ఓసీ ఎల్ ఓ సి, ని పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య చికిత్స భారంగా మారకుండా ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వైద్య సహాయం అందేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ఆపద సమయంలో వారికి అవసరమైన సహాయాన్ని అందించడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

సీసీ రోడ్ల నిర్మాణాన్ని ప్రారంభించిన సర్పంచ్..



నూతనకల్, నవంబర్ 05 (తొలి వార్త) మండల పరిధిలోని యడవల్లి గ్రామంలో ఎస్ సి సబ్ ప్లాన్ నుండి 10 లక్షలు, ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి 10 లక్షల రూపాయల వ్యయంతో అంతర్గత వీధులలో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణాన్ని బుధవారం సర్పంచ్ జటంగి సరిత కృష్ణ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతుల రూపకల్పనకు తాము కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దిండిగల భూలక్ష్మి వెంకన్న, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి చలమయ్య,వివిధ పార్టీల అధ్యక్షులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

బాలుర వసతి గృహం తనిఖీ..





నూతనకల్, నవంబర్ 05 (తొలి వార్త) మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర వసతి (షెడ్యూల్డ్ కులముల) గృహాన్ని మండల తహసిల్దార్ శ్రీనివాసరావు బుధవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వసతి గృహంలో ఉన్న విద్యార్థుల సంఖ్య 66 కాగా 56 మంది విద్యార్థులు హాజరైనట్లు వారు తెలిపారు. ప్రతిరోజు ఫేషియల్ రికగ్నిషన్ అప్లికేషన్ ద్వారా విద్యార్థుల హాజరు తీసుకోవడం గుర్తించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.ప్రతిరోజు నేను ప్రకారం ఆహారాన్ని అందించాలని సిబ్బందికి సూచించారు.మేను ప్రకారం బుధవారం పప్పు,కోడిగుడ్లను విద్యార్థులకు అందించినట్లు పేర్కొన్నారు.వాచ్మెన్ కూడా ప్రతిరోజు వసతి గృహంలో ఉంటున్నారని తెలిపారు. విద్యార్థులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే తహసిల్దార్ కు తెలియపరచాలని కోరారు.ఈ కార్యక్రమంలో వసతి గృహ వార్డెన్, సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు కార్యక్రమంలో

ఇంటింటికి వెళ్లి ఓటును నమోదు చేయిస్తున్న

సర్పంచ్ మాధవరావు ఉప సర్పంచ్ గాండ్ల సురేష్



భద్రాద్రి జిల్లా నవంబర్ 5 (తొలి వార్త) త్వరలో జరగబోవు ఖమ్మం – వరంగల్ – నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి పట్టభద్రుల ఓటును నమోదు చేయిస్తున్న...సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ ఈ సందర్భంగా సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ గార్లు మాట్లాడుతు పట్టపద్రులు ఓటును,నమోదు,చేయించుకోవాలని అన్నారు. అలాగే ఖమ్మం – వరంగల్ – నల్లగొండ పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ని పట్టబదులు భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో భాగం రవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో

రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసిన

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు నాయకులు గాదే కేశవరెడ్డి



భద్రాద్రి జిల్లా నవంబర్ 5 (తొలి వార్త) అశ్వాపురం మండల కేంద్రంలోని చవిటిగూడెం గ్రామానికి చెందిన భూక్యా రమేష్ నూతన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసి ప్రారంభోత్సవం గృహప్రవేశ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ బాబు సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి వారు ఇరువురు కలిసి, నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ వేముల విజయ్,మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కంటెం నవీన్, నాయకులు అండెం గంగరాజు, మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

లారీ నుండి ఐరన్ కడ్డీలు దొంగతనంగా

అమ్ముతుండగా పట్టుకున్న పోలీసులు

రెడ్డిబావి శివారు జాతీయ రహదారి పై పెట్రోలింగ్ లో పట్టుబడ్డ డ్రైవర్,కొనుగోలుదారుడు





చౌటుప్పల్,నవంబర్05(తొలివార్త: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం రెడ్డిబాయి సమీపంలో అనుమానాస్పదంగా ఉన్న లారీని పోలీసులు గుర్తించి పట్టుకున్నారు.

ఘటన వివరాలు:

లారీ నెంబర్ లిఏపీ 27 టి డబ్యూ 4559 లో గల ఐరన్ కడ్డీలను అట్టి లారీ డ్రైవర్ పీట్ల సంతోష్,తండ్రి:రాజయ్య,నివాసం: హనుమాన్లపల్లి విలేజ్, సుల్తానాబాద్ మండల్,పెద్దపల్లి జిల్లా అను అతను,రెడ్డిబావి గ్రామానికి చెందిన పల్లె శేఖర్,తండ్రి:ఆగయ్య కు సుమారు నాలుగు క్వింటాళ్ల ఐరన్ కడ్డీలను ఓనర్ కు తెలియకుండా అమ్ముతుండగా పోలీసులు పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

ఐరన్ లోడ్ వివరాలు:

ఇట్టి ఐరన్ లోడ్ ను మేధుల్ లోని అగర్వాల్ స్టీల్ కంపెనీ నుండి నల్గొండ జిల్లా దామరచర్లలో గల పవర్ ప్లాంట్ కు తీసుకెళ్తున్నట్లు తెలిసింది.ఈ ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని సిఐ డి.సతీష్ కుమార్ తెలిపారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకులు

అరికెల్ల తిరుపతిరావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు

భద్రాద్రి జిల్లా నవంబర్ 5 (తొలి వార్త) భద్రాచలం పట్టణ కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెంకట్రావు అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అరికెల్ల తిరుపతిరావు జన్మదిన వేడుకలు, పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు కేక్ కట్ చేసి అరికెల్ల తిరుపతిరావు, కి, కేక్ తినిపించి ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. అరికెల్ల తిరుపతిరావు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజు వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని అరికెల్ల తిరుపతిరావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఒకే రోజు ఎమ్మెల్యే వేముల వీరేశంకు వరుసగా రెండు ప్రమాదాలు.. తృటిలో తప్పిన ప్రాణాపాయం

తొలి వార్త,నల్గొండ జిల్లా , నవంబర్ 5: నల్గొండ జిల్లా నకిరేకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ వేముల వీరేశంకు ఒకే రోజు వరుసగా రెండు రోడ్డు ప్రమాదాలు ఎదురయ్యాయి. ఆయన ప్రయాణిస్తున్న వాహనాలను వేర్వేరు సందర్భాల్లో ఇతర వాహనాలు ఢీకొట్టాయి. రెండు ప్రమాదాల్లోనూ ఎమ్మెల్యే సురక్షితంగా బయటపడటంతో ఆయన అనుచరులు, అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు.

అన్నారం వద్ద ఎమ్మెల్యే వాహనాన్ని ఢీకొట్టిన కియా కారు

వివరాల్లోకి వెళ్తే.. చిట్యాల మండలం పెదకాపర్తి గ్రామానికి చెందిన ఓ కార్యకర్త కుటుంబంలో జరిగిన మరణం నేపథ్యంలో వారిని పరామర్శించేందుకు ఎమ్మెల్యే వేముల వీరేశం నకిరేకల్ నుంచి ఇన్నోవా ఫార్చ్యూనర్ వాహనంలో బయలుదేరారు. మార్గమధ్యంలోని కట్టంగూరు మండలం అన్నారం గ్రామం వద్ద విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కియా కారు వేగంగా వచ్చి ఎమ్మెల్యే వాహనాన్ని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో ఎమ్మెల్యే కారు ముందుకు దూసుకెళ్లి పైలట్ వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎమ్మెల్యే ప్రయాణిస్తున్న వాహనం ముందు, వెనుక భాగాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ముఖ్యంగా వెనుక భాగం పూర్తిగా ధ్వంసమైంది.



మరో వాహనంలో వెళ్లిన ఎమ్మెల్యేకు రెండోసారి ప్రమాదం

మొదటి ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన ఎమ్మెల్యే మరో వాహనంలో చిట్యాల మండలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం భువనగిరి వైపు బయలుదేరిన సమయంలో మరో ప్రమాదం చోటుచేసుకుంది. అక్కడి నుంచి కూడా ఎలాంటి గాయాలు కాకుండా సురక్షితంగా బయటపడిన ఎమ్మెల్యే మరో వాహనంలో తన పర్యటనను కొనసాగిస్తూ జనగామకు వెళ్లారు.

రెండు రోజుల వ్యవధిలో అన్నారం వద్ద మరో ప్రమాదం.. ఇద్దరు మృతి

కాగా, రెండు రోజుల క్రితమే ఇదే అన్నారం స్టేజి వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందడం గమనార్హం. తాజాగా ఎమ్మెల్యే వాహనం కూడా ఇదే ప్రాంతంలో ప్రమాదానికి గురికావడంతో అన్నారం స్టేజి వద్ద రోడ్డు భద్రతపై మరోసారి చర్చ మొదలైంది. వరుస ప్రమాదాలతో ఈ ప్రాంత ప్రజలు, వాహనదారుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులు స్పందించి తగిన భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఒకే రోజు రెండు ప్రమాదాలు ఎదురైనా ఎమ్మెల్యే వేముల వీరేశంతో పాటు ఆయన సిబ్బందికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు...

రైతులకు అండగా ఉంటాం అధైర్య పడకండి ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటాం

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భద్రాద్రి జిల్లా నవంబర్ 5 (తొలి వార్త) సత్తుపల్లి, దమ్మపేట, అశ్వారావుపేట మండలాల్లో తుపాను ప్రభావిత ప్రాంతాల పరిశీలన,మురసు తుపాను ప్రభావంతో భారీగా వరద నీరు చేరి దెబ్బతిన్న ప్రాంతాల్లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం పర్యటించారు. సత్తుపల్లి, దమ్మపేట మండలాల్లో తెగిన చెరువు కట్టలు, నీట మునిగిన పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధిత రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్లు దివాకర టీఎస్, అంకిత్‌లతో కలిసి బేతుపల్లి పెద్ద చెరువు ముంపు ప్రాంతంలోని పంట పొలాలను మంత్రి పరిశీలించారు. వరద తీవ్రత, పంటలకు జరిగిన నష్టంపై రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దమ్మపేట మండలం నాగుపల్లి వద్ద మల్లెపూల వాగు ఉప్పొంగడంతో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ముసలి బంధం చెరువు కట్టకు ఐదు చోట్ల గండ్లు



పడిన ప్రాంతాన్ని సందర్శించి పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. గండుగులపల్లి వద్ద వాగు పరిసరాల్లో దెబ్బతిన్న కట్టను, దమ్మపేటలో తెగిపోయిన పేరంటాల చెరువు కట్టను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో వరద ఉద్ధృతి, సహాయక చర్యలు, చేపట్టాల్సిన మరమ్మతులపై అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం సత్తుపల్లిలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రాంతంలోకి వరద నీరు చేరిన ప్రాంతాన్ని సందర్శించి స్థానిక



పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. దెబ్బతిన్న చెరువు కట్టలకు తక్షణమే మరమ్మతులు చేపడతామని, పంట నష్టంపై వివరాలు సేకరించి రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాధిత రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ప్రజలకు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

పట్టణ పరిశుభ్రతకు పారిశుద్ధ్య కార్మికులే వెన్నుముక

చైర్ పర్సన్ పావని రమేష్ గౌడ్

మున్సిపల్ కార్యాలయంలో కార్మికులకు చీరలు,పిపిఈ కిట్లు,నిత్యావసర వస్తువుల పంపిణీ

చౌటుప్పల్,నవంబర్05 (తొలివార్త): చౌటుప్పల్ పురపాలక సంఘం మున్సిపల్ కార్యాలయంలో గురువారం పారిశుద్ధ్య కార్మికులకు చీరలు,దుస్తులు, గ్లౌజులు,మాస్కులు,సబ్బులు,కొబ్బరి నూనె, బెల్లం,టవల్స్,షూస్, పీపీఈ కిట్లు తదితర నిత్యావసర వస్తువులను మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ..చౌటుప్పల్ మున్సిపాలిటీ బాగుండాలంటే ముందుగా పారిశుద్ధ్య కార్మికులు బాగుండాలి.పట్టణ పరిశుభ్రతలో కార్మికుల పాత్ర ఎంతో కీలకమైనది.వారి సంక్షేమం,ఆరోగ్యం,భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వపరంగా అందాల్సిన అన్ని వసతులను కల్పించేందుకు కృషి చేస్తామన్నారు.పారిశుద్ధ్య కార్మికులందరినీ నా కుటుంబ సభ్యులుగా భావిస్తూ వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.అనంతరం మున్సిపల్ కమిషనర్



ఎన్.వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ..పారిశుద్ధ్య కార్మికులు లేనిదే పట్టణం లేదు.పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించడంలో కార్మికుల సేవలు వెలకట్టలేనివి.విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత రక్షణ పరికరాలు పిపిఈ కిట్లు తప్పనిసరిగా వినియోగిస్తూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.పట్టణ పరిశుభ్రతకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్,కౌన్సిలర్లు గడ్డం ఇందిరా రాజరత్నం,పిల్లలమర్రి మధుసూదన్,కో-ఆప్షన్ సభ్యులు



పస్తం గంగారాములు, నాయకులు పల్లె సురేందర్ రెడ్డి,ఉడుగు రమేష్,బత్తుల దాసు, దేప రాజు,మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్వో అంజయ్య,ఇన్ చార్జి శానిటరీ ఇన్ స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్,పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, జవాన్లు నరసింహ, అంజయ్య, పారిశుద్ధ్య కార్మికులు, వాటర్ మెన్ లు,ఎలక్ట్రీషియన్లు, తదితరులు పాల్గొన్నారు.

దండారి నృత్యాలతో బాదిగూడలో సందడి.. మాజీ ఎమ్మెల్యే బాపురావుకు ఘన స్వాగతం!

డోలీ చప్పులతో ఘన స్వాగతం..

గుస్సాడి వేషధారణలో దండారి నృత్యాలు

కొమురం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులు

గతంలో చేసిన అభివృద్ధి సేవలను గుర్తుచేసుకున్న గ్రామస్తులు

రాథోడ్ బాపురావుకు అండగా ఉంటామని గ్రామస్తుల వెల్లడి

గిరిజనులతో కలిసి సంప్రదాయ నృత్యాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

నవంబర్ 05 (తొలివార్త): ఆదిలాబాద్:-ఆదివాసీ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే దండారి ఉత్సవాలు గిరిజన గ్రామాల్లో వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఇచ్చోడ మండలం బాదిగూడ గ్రామంలో నిర్వహించిన దండారి ఉత్సవాల్లో బోథ్ మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ రక్షణ సేన **(TRS)** పార్టీ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ బాపురావు పాల్గొని సందడి చేశారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు గ్రామస్తులు డోలీ చప్పుళ్లు, గుస్సాడి నృత్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం గుస్సాడిలు, గ్రామస్తులతో కలిసి మాజీ ఎమ్మెల్యే దండారి నృత్యాలు చేస్తూ ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదివాసీల ఆరాధ్య దైవం, పోరాట యోధుడు కొమురం భీం విగ్రహానికి రాథోడ్ బాపురావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కొమురం భీం పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ ఆదివాసీల ఆత్మగౌరవం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని



పేర్కొన్నారు.

గత సేవలను గుర్తుచేసుకున్న గ్రామస్తులు

గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో రాథోడ్ బాపురావు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అందించిన సహకారాన్ని గ్రామస్తులు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ, గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చారని కొనియాడారు. పదవిలో ఉన్నా లేకపోయినా ప్రజలతో కలిసిమెలిసి ఉంటూ, ఆపద సమయంలో అండగా నిలిచే వ్యక్తిగా ఆయనతో తమకు అనుబంధం ఉందని పేర్కొన్నారు.

బాపురావుకు అండగా ఉంటాం.. గ్రామస్తుల భరోసా



గతంలో తమ గ్రామానికి, ప్రాంతానికి చేసిన సేవలను మరువలేమని, భవిష్యత్తులోనూ రాథోడ్ బాపురావుకు తమ మద్దతు, సహకారం అందిస్తామని గ్రామస్తులు వెల్లడించారు. గ్రామస్తుల అభిమానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దండారి ఉత్సవాలు కేవలం పండుగలకే పరిమితం కాకుండా ఆదివాసీ సమాజ ఐక్యతకు, తరతరాలుగా వస్తున్న సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు ప్రతీకగా నిలుస్తాయని పలువురు పేర్కొన్నారు. బాదిగూడలో జరిగిన ఈ వేడుకలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో గ్రామ పటేళ్లు, మండల కన్వీనర్ షేక్ ఖిలాల్ బాయ్, మైనార్టీ మండల చైర్మన్ షేక్ ఫరీద్, సిరికొండ మండల కన్వీనర్ సతీష్ జాదవ్, గులాబ్, జైనున్, హుస్సేన్, అత్తహుళ్ల కలీం తదితర నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నూర్ భాషా దూదేకుల ఆత్మగౌరవ

భవన నిర్మాణానికి ప్రభుత్వ సహకారం

భవన నిర్మాణానికి సంబంధించిన పత్రాలను అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ నవంబర్ 05 (తొలివార్త): రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానం మేరకు నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనారిటీ ఆత్మగౌరవ భవన నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం సలహాదారు హనుమంతరావు సమక్షంలో నూర్ భాషా దూదేకుల జేఏసీ చైర్మన్ బాబ్జానీ, జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సయ్యద్ భాష, జేఏసీ ప్రెస్ ఇన్‌చార్జి పి. బడే సాబ్‌లు మంత్రి పొన్నం ప్రభాకర్, హనుమంతరావు చేతుల మీదుగా భవన నిర్మాణానికి సంబంధించిన పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ బాబ్జానీ, వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ సయ్యద్ భాష మాట్లాడుతూ, నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనారిటీ వర్గం ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే భవన నిర్మాణానికి రెండు ఎకరాల భూమి, రూ.3 కోట్ల నిధులు కేటాయించడంతో పాటు నిర్మాణ ప్రక్రియలో సహకరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ భవనం నూర్ భాషా దూదేకుల సమాజానికి ఐక్యతకు, ఆత్మగౌరవానికి, సామాజిక అభివృద్ధికి కేంద్రంగా నిలుస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. తమ సమాజ అభ్యున్నతికి ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిదని పేర్కొంటూ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, హనుమంతరావుకు మరియు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారికి కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

తుఫాన్ తో వైరా నియోజకవర్గంలో పంట నష్టం.

వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే చేయాలి.

నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి.

బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు.

కొణిజర్ల నవంబర్ 5 తొలి వార్త. ముసురు తుఫాన్ ప్రభావంతో వైరా నియోజకవర్గంలో కురిసిన భారీ వర్షాలకు రైతన్న తీవ్రంగా నష్టపోయిందని టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పోట్ల శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టం పై సమగ్ర సర్వే నిర్వహించి బాధ్యత రైతులకు నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానంగా వరి సాగు అధిక విస్తీర్ణం జరుగుతుందని ప్రస్తుతం కొన్ని గ్రామాలలో వరి కోత దశకు చేరుకోగా మరికొన్ని ప్రాంతాల్లో గింజ పోసుకునే దశలో ఉందన్నారు. ఈ తరుణంలో కురిసిన భారీ వర్షాలకు వరి పొలాలు నీటి మునిగి పంట నేలకొరిగిందని చేతికొచ్చే సమయంలో పంట

దెబ్బతిన్నడంతో రైతులు తీవ్ర ఆందోళన గురి అవుతున్నారని తెలిపారు. ఇప్పటికే ఎల్ ఈ ఓ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వరి రైతులకు ముసురు తుఫాన్ మరో పెద్ద దెబ్బగా మారిందన్నారు. వారితోపాటు పత్తి మిరప మొక్కజొన్న రైతులు కూడా తీవ్రంగా నష్టపోయారని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

ఏపీలో 2,721 టీచర్ పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

నవంబర్ 11 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

మొత్తం పోస్టుల్లో 2,111 స్కూల్ అసిస్టెంట్, సెకండరీ గ్రేడ్ టీచర్ పోస్టులు

స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్లుగా 350, వివిధ సొసైటీల్లో మరో 260 ఖాళీలు

జిల్లాల వారీగా ఖాళీలు, అర్హతలపై పూర్తి వివరాలను వెల్లడించిన విద్యాశాఖ



ఏపీలో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. మొత్తం 2,721 టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించిన డీఎస్సీ-2026 (ఏపీటీఆర్‌టీ-2026) పూర్తిస్థాయి నోటిఫికేషన్‌ను పాఠశాల విద్యాశాఖ విడుదల చేసింది. అభ్యర్థుల నుంచి నవంబర్ 11వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ప్రకటించింది.భర్తీ చేయనున్న మొత్తం 2,721 పోస్టుల్లో రెగ్యులర్ విభాగంలో అత్యధికంగా 2,111 ఖాళీలు ఉన్నాయి. వీటిలో స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ), సెకండరీ గ్రేడ్ టీచర్ (ఎస్‌జీటీ) పోస్టులు ఉన్నాయి. వీటితో పాటు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం 350 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులను కూడా ఈ నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయనున్నారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని వివిధ సొసైటీల పాఠశాలల్లో సైతం పెద్ద సంఖ్యలో నియామకాలు చేపట్టనున్నారు.వివిధ సొసైటీల పరిధిలో మొత్తం 260 పోస్టులను భర్తీ చేయనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. ఈ ఖాళీలలో ప్రిన్సిపాల్, పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు (పీజీటీ), ట్రైన్డ్ గ్రాడ్యుయేట్ టీచర్లు (టీజీటీ), ఫిజికల్ డైరెక్టర్లు (పీడీ), ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ల (పీఈటీ) పోస్టులు ఉన్నాయి.జిల్లాల వారీగా, సబ్జెక్టుల వారీగా ఉన్న ఖాళీల వివరాలు, పోస్టులకు అవసరమైన విద్యార్హతలు, దరఖాస్తు రుసుము, ఎంపిక ప్రక్రియకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో నోటిఫికేషన్‌ను పూర్తిగా చదివి, సూచించిన గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ప్రయాణికులకు గుడ్ న్యూస్.. సగానికి పైగా తగ్గనున్న మెట్రో-ఆర్టీసీ కామన్ పాస్ ధరలు!

హైదరాబాద్ మెట్రో, ఆర్టీసీ కామన్ పాస్ ధరలను తగ్గించనున్న తెలంగాణ ప్రభుత్వం

ప్రస్తుత ధరలు అధికంగా ఉన్నాయన్న ఫీడ్‌బ్యాక్‌తో ఈ నిర్ణయం

రోజువారీ పాస్‌ను రూ.400 నుంచి రూ.325కి తగ్గించే అవకాశం

నెలవారీ పాస్‌ను రూ.8,500 నుంచి రూ.4,000-4,500 మధ్యకు తగ్గింపు

దీపావళి నుంచి సవరించిన కొత్త ధరలు అమల్లోకి వస్తాయని అంచనా



హైదరాబాద్ నగర ప్రయాణికులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పేందుకు సిద్ధమవుతోంది. మెట్రో రైలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేందుకు ఇటీవల ప్రవేశపెట్టిన కామన్ పాస్ ధరలను భారీగా తగ్గించాలని నిర్ణయించింది. ప్రస్తుత ధరలు చాలా అధికంగా ఉన్నాయని ప్రయాణికుల నుంచి వచ్చిన ఫీడ్‌బ్యాక్ నేపథ్యంలో ప్రభుత్వం ఈ దిశగా చర్యలు చేపట్టింది. సవరించిన ధరలు దీపావళి నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.ప్రస్తుతం ఈ కామన్ పాస్ ధరలు ప్రయాణికులకు భారంగా మారాయి. రోజువారీ పాస్ కోసం రూ.400, నెలవారీ పాస్ కోసం ఏకంగా రూ.8,500 చెల్లించాల్సి వస్తోంది. దీంతో ఈ పాస్‌పై ప్రజల నుంచి ఆశించిన స్పందన రాలేదు. ఈ విషయాన్ని గుర్తించిన అధికారులు, ధరలను సవరించాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. తాజా నివేదికల ప్రకారం రోజువారీ పాస్ ధరను రూ.400 నుంచి రూ.325కు తగ్గించనున్నారు. అదేవిధంగా, నెలవారీ పాస్ ధరను రూ.8,500 నుంచి సుమారు రూ.4,000 – రూ.4,500 మధ్యకు తీసుకురావాలని భావిస్తున్నారు. ఇది అమలైతే నెలవారీ పాస్ ధర దాదాపు సగానికి తగ్గుతుంది.ఈ ఉమ్మడి పాస్‌ను అక్టోబర్ ప్రారంభంలో ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది. ఈ పాస్ ద్వారా ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్) పరిధిలో మెట్రో రైళ్లు, ఆర్టీసీ సిటీ బస్సుల్లో (పుష్పక్ ఏసీ సర్వీసులు మినహా) అపరిమితంగా ప్రయాణించే సౌకర్యం ఉంటుంది. నగరంలో ప్రజా రవాణాను ప్రోత్సహించి, ప్రైవేట్ వాహనాల వినియోగాన్ని తగ్గించాలనే లక్ష్యంతో ఈ పాస్‌ను ప్రవేశపెట్టారు. అయితే, ధరలు ఎక్కువగా ఉండటంతో ఆ లక్ష్యం నెరవేరలేదు.ధరల సవరణపై ఇప్పటికే మెట్రో, ఆర్టీసీ అధికారులు పలుమార్లు సమావేశమై చర్చలు జరిపారు. ప్రభుత్వ ఉన్నతాధికారులతో జరగనున్న తదుపరి సమావేశాల అనంతరం కొత్త ధరలపై పూర్తి స్పష్టత రానుంది. ఈ నిర్ణయంతో కామన్ పాస్‌ను వినియోగించే వారి సంఖ్య గణనీయంగా పెరుగుతుందని, నగరంలో ట్రాఫిక్ రద్దీ తగ్గడానికి ఇది దోహదపడుతుందని అధికారులు ఆశిస్తున్నారు.

అమెరికన్లే టార్గెట్ - భారీ కాల్ సెంటర్ మోసాన్ని ఛేదించిన ఈడీ

అమెరికా పౌరులను లక్ష్యంగా చేసుకున్న ఫేక్ కాల్ సెంటర్ స్కామ్

నలుగురు కీలక నిందితులను అరెస్ట్ చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్

ఇప్పటివరకు రూ. 261 కోట్లు కొల్లగొట్టినట్టు దర్యాప్తులో గుర్తింపు

అమెరికా ప్రభుత్వ అధికారులమని నకిలీ ఐడీలతో బెదిరించి మోసాలు

హవాలా, క్రిప్టో మార్గాల ద్వారా భారత్‌కు నగదు బదిలీ



అమెరికా పౌరులను లక్ష్యంగా చేసుకుని సాగుతున్న భారీ ఫేక్ కాల్ సెంటర్ మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దూకుడు పెంచింది. ఈ కుంభకోణంలో కీలకపాత్ర పోషించిన నలుగురు ప్రధాన నిందితులను అరెస్ట్ చేసింది. హర్నిల్ నయన్ భాయ్ రావల్, జస్వంత్ సింగ్, చేతన్ ముంజల్, ప్రణవ్ పిఠాడియాలను మనీలాండరింగ్ నిరోధక చట్టం (ప్రీమా) కింద అదుపులోకి తీసుకున్నట్టు హైదరాబాద్ లోని ఈడీ ప్రాంతీయ కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. నిందితులను నాంపల్లిలోని ప్రత్యేక కోర్టులో హాజరుపరచగా, కోర్టు వారికి జ్యుడీషియల్ కస్టడీ విధించింది.ఈ కేసులో ఇప్పటికే జూలై-ఆగస్టు నెలల్లో వికాస్ నిమార్, తారాచంద్ నిమార్, మహ్మద్ ఇర్ఫాన్ అన్సారీలను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. తాజా అరెస్టులతో ఈ కేసులో ఈడీ అదుపులోకి తీసుకున్న వారి సంఖ్య ఏడుకు చేరింది. ఈ స్కామ్‌పై దర్యాప్తులో భాగంగా సెప్టెంబర్ 15న పాటియాలా, పుణే, చండీగఢ్‌లలో ఈడీ సోదాలు నిర్వహించింది. ఆ సమయంలో సుమారు 220 మంది సిబ్బందితో నడుస్తున్న మూడు లైవ్ కాల్ సెంటర్లను గుర్తించి, పలు డిజిటల్ పరికరాలు, నగదు, రికార్డులను స్వాధీనం చేసుకుంది.ఈ ముఠా పనితీరు అత్యంత వ్యవస్థీకృతంగా సాగినట్టు ఈడీ దర్యాప్తులో తేలింది. జర్మనీ, ఫిన్లాండ్‌లలోని సర్వర్ల ద్వారా సుమారు 20 లక్షల మంది అమెరికన్ల ఫోన్ నంబర్ల జాబితాను ఉపయోగించి ఆటో-డయలర్లతో కాల్స్ చేసేవారు. బాధితులకు వారి ఖాతాల్లో అనుమానాస్పద లావాదేవీలు జరిగాయని లేదా వారి కంప్యూటర్‌లో వైరస్ ఉందని నమ్మించేవారు. అనంతరం, భారత్‌లోని కాల్ సెంటర్లకు కనెక్ట్ అయ్యే టోల్-ఫ్రీ నంబర్లకు కాల్ చేయమని సూచించేవారు.కాల్ మాట్లాడే సిబ్బంది తమను డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ (ఢజూూ), డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్, ట్రెజరీ వంటి అమెరికా ప్రభుత్వ సంస్థల అధికారులమని పరిచయం చేసుకునేవారు. నకిలీ ఐడీ కార్డులు, అధికారిక లేఖలు చూపించి బాధితులను భయపెట్టేవారు. డ్రగ్స్ లేదా మనీలాండరింగ్ కేసులతో సంబంధం ఉందని, అరెస్ట్ చేస్తామని, బ్యాంకు ఖాతాలు స్తంభింపజేస్తామని బెదిరించేవారు. ఈ వ్యవహారాన్ని రహస్యంగా ఉంచాలని చెప్పి, వారి డబ్బును 'ప్రభుత్వం వద్ద భద్రపరచాలి' అని నమ్మించి కొల్లగొట్టేవారు.బాధితుల నుంచి బంగారం కడ్డీలు, కొరియర్లలో పంపిన నగదు, మనీ మ్యూల్ ఖాతాలకు బదిలీలు, బిట్‌కాయిన్ ఏటీఎంలలో డిపాజిట్లు, గిఫ్ట్ కార్డుల రూపంలో డబ్బును వసూలు చేశారు. అమెరికాలో సేకరించిన ఈ డబ్బును దుబాయ్, హాంకాంగ్‌లలోని కంపెనీల ఖాతాల ద్వారా, క్రిప్టో ఆస్తుల (ఖాణు) రూపంలోకి మార్చి, చివరకు హవాలా, అంగడియా మార్గాల ద్వారా భారత్‌కు తరలించినట్టు ఈడీ గుర్తించింది. ఈ ముఠా జూలై 2025 నుంచి సెప్టెంబర్ 2026 మధ్య కాలంలో 927 లావాదేవీల ద్వారా సుమారు 27.39 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 261 కోట్లు) కొల్లగొట్టినట్లు తేలింది. ఇప్పటివరకు 549 మంది బాధితులను గుర్తించగా, వారిలో చాలామంది 1940లలో జన్మించిన వృద్ధులే కావడం గమనార్హం.అరెస్ట్ అయిన ప్రణవ్ పిఠాడియా పాటియాలాలోని కాల్ సెంటర్లకు యజమానిగా, మేనేజర్‌గా వ్యవహరించినట్టు దర్యాప్తులో తేలింది. ఈ నేరంలో ప్రమేయమున్న మరికొందరిని గుర్తించేందుకు, అక్రమంగా సంపాదించిన ఆస్తుల జాడను కనుగొనేందుకు దర్యాప్తు కొనసాగిస్తున్నట్టు ఈడీ అధికారులు తెలిపారు.

'మురసు' బీభత్సం - ఏపీలో అపార నష్టం, వరదలో చిక్కుకున్న ఎన్నికల సిబ్బంది

మురసు తుపాను ఏపీని అతలాకుతలం చేసింది

గుంటూరు, పల్నాడు, గోదావరి జిల్లాల్లో భారీ నష్టం వాటిల్లింది

వరదల్లో చిక్కుకున్న ఎన్నికల సిబ్బందిని ఎస్‌డీఆర్ఎఫ్ రక్షించింది



'మురసు' తీవ్ర తుపాను రాష్ట్రంలోని పలు జిల్లాలను అతలాకుతలం చేసింది. వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ, ఎగువ నుంచి వస్తున్న వరద ముప్పుతో పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో రహదారులు కోతకు గురయ్యాయి. విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. చేతికొచ్చిన పంటలు వేలాది హెక్టార్లలో నీట మునగడంతో రైతులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ప్రకృతి విపత్తులో వేర్వేరు ఘటనల్లో నలుగురు ప్రాణాలు కోల్పోయారు.గుంటూరు జిల్లాలో రెండు రోజుల వ్యవధిలో సగటున 18.3 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో జిల్లా వణికిపోయింది. పల్నాడు జిల్లా నుంచి వచ్చే వరద నీరు గుంటూరులో తీవ్ర ప్రభావం చూపింది. నల్లమడ, ఓగేరు, ఎర్రవాగులు ఉప్పొంగి, పలుచోట్ల గండ్లు పడటంతో పంట పొలాలను ముంచెత్తాయి. నల్లమడ వాగు ఉద్ధృతికి కొమ్మమూరు కాలువ పలుచోట్ల దెబ్బతింది. తాడికొండ, మంగళగిరిల నుంచి వచ్చిన వర్షపు నీటితో కాలువ కట్ట ఆరు చోట్ల తెగిపోయింది. గుంటూరు జిల్లావ్యాప్తంగా 38,062 హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా వేశారు. 17 చోట్ల రహదారులు కోతకు గురికాగా, 55 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. 58 కేంద్రాల్లో 4,217 మందికి పునరావాసం కల్పించారు. పెదనందిపాడు-బాపట్ల మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి. మరోవైపు పల్నాడు జిల్లాలో 1,457 హెక్టార్లలో ఉద్యాన పంటలు, 8,158 హెక్టార్లలో ఇతర పంటలు దెబ్బతిన్నాయి. కాకుమాను మండలంలో 26 సెంటీమీటర్ల వర్షం కురవడంతో గార్లపాడు, కొప్పర్రు గ్రామాలను వరద ముంచెత్తింది.ఈ విపత్తులో వేర్వేరు ఘటనల్లో నలుగురు మృతి చెందారు. గుంటూరు జిల్లా మేడికొండూరు మండలంలో రాయపాటి బాలాజీ (30) వరద నీటిలో పడి మరణించాడు. తాడేపల్లి మండలం పెనుమాకలో కొండ చరియలు విరిగి పడి షేక్ మీరాబి(50) ప్రాణాలు కోల్పోయాడు. యడ్లపాడు మండలం తిమ్మాపురం వద్ద జాతీయ రహదారిపై వరదలో గల్లంతైన చిలకలూరిపేటకు చెందిన షణ్ముఖబాబు, గుంటూరుకు చెందిన రాగి రాజ్‌కుమార్‌ల మృతదేహాలను పోలీసులు వెలికితీశారు. అలాగే, మంగళగిరి శ్రీ పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాకారం కొంతభాగం కూలిపోయింది.ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాపై మురసు తుపాను తీవ్ర ప్రభావం చూపింది. గోపాలపురంలో ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రం వద్ద భారీ వరద రావడంతో అధికారులు, సిబ్బంది చిక్కుకున్నారు. పోలీసులు, అగ్నిమాపక, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలు వారిని తాడు సహాయంతో రక్షించాయి. ఈ క్రమంలో సీఐ నాగేశ్వర నాయక్ నీటిలో పడిపోగా పోలీసులు కాపాడారు. పలు వాహనాలు కొట్టుకుపోయాయి. కాకినాడ, రాజమహేంద్రవరం నగరాలు భారీగా జలమయమయ్యాయి. కరప మండల పరిషత్తు కార్యాలయంలోకి నీరు చేరడంతో వేగంగి గ్రామానికి చెందిన బ్యాలట్ పత్రాలు తడిసిపోయాయి.ఏలూరు జిల్లాలోని పల్లెలు భారీ వర్షానికి వణికిపోయాయి. తెలంగాణలోని పెదవాగు ప్రాజెక్టు రింగుబండ్ తెగిపోవడంతో వేలేరుపాడు మండలంలోని పలు గ్రామాలపై వరద పోటెత్తింది. జిల్లాలో జీలుగుమిల్లిలో అత్యధికంగా 39.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. పశ్చిమగోదావరి జిల్లాలోనూ రహదారులు నీటమునిగాయి. కాగా, ఏలూరు జిల్లా రౌతుగూడెం సమీపంలో వరద ప్రవాహంలో చిక్కుకున్న 20 మంది కూలీలను రక్షించేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ముమ్మరంగా శ్రమిస్తున్నాయి.మురసు తుపాను అల్పపీడనంగా బలహీనపడిందని వాతావరణ శాఖ తెలిపింది. ఇది కోస్తాంధ్ర ప్రాంతంపై ఉత్తరం దిశగా నెమ్మదిగా కదులుతోందని వెల్లడించింది. ఫలితంగా గురువారం పలుచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అయితే, ఈ నెల మూడో వారంలో (12వ తేదీ తర్వాత) అల్పపీడనం ఏర్పడి, అది మరో తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

మురసు తుపాను ధాటికి ఉమ్మడి ఖమ్మం జిల్లా అతలాకుతలం!

అన్నదాతలకు అపారనష్టం

మురసు తుపాను ధాటికి ఉమ్మడి ఖమ్మం జిల్లా అతలాకుతలమైంది

వేల ఎకరాల పంటలు నీటమునిగి రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది



మురసు తుపాను ప్రభావంతో ఉమ్మడి ఖమ్మం జిల్లావ్యాప్తంగా బుధవారం విస్తారంగా వర్షాలు కురిశాయి. తుపాను ప్రభావంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 15 వేల ఎకరాల్లో పంటలు నీట మునిగినట్లు అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షానికి పొట్ట దశలో ఉన్న వరి పైరు నేలవాలి నీటిలో మునిగింది. పత్తి, మొక్కజొన్న, మిర్చి పంటలు. నీట మునిగాయి. కూలీల కొరతతో పత్తి తీయని రైతులు వర్షంతో నష్టపోయారు. పలుచోట్ల మిరప చేలు నీట మునిగాయి. ఏజెన్సీలో పలు గ్రామాలకు రాకపోకలు స్తంభించడంతో జనజీవనం అస్తవ్యస్తమైంది.ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులను మురసు తుపాను కోలుకోలేని దెబ్బతీసింది. తుపాను ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురిశాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వానలకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వారావుపేట, కొత్తగూడెం నియోజకవర్గాల్లోని పలు మండలాలు అతలాకుతలమయ్యాయి. బుధవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అశ్వారావుపేటలో అత్యధికంగా 25.3 సెంటిమీటర్లు, దమ్మపేట మండలం మల్కారంలో 18.7, అంకంపాలెంలో 14.8, ములకలపల్లిలో 14.6 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లావ్యాప్తంగా సగటున 9.25 సెంటిమీటర్ల వర్షపాతం నమోదు కాగా, 15 వేల ఎకరాల్లో పంటలు నీట మునిగినట్లు ప్రాథమికంగా అంచనా వేసినట్లు జిల్లా వ్యవసాయాధికారి పుల్లయ్య తెలిపారు.వర్షాలకు భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలంలోని పెద్దవాగు ప్రాజెక్టు రింగ్‌బండ్ కొట్టుకుపోయింది. ఆ రింగ్‌బండ్ పరిధిలోని వందల ఎకరాలు నీట మునిగాయి. పట్టణంలోని దొంతికుంటకు భారీ వరద పోటెత్తడంతో నివాసాలు నీట మునిగాయి. అధికారులు వెంటనే చెరువుకు గండికొట్టారు. పాల్వంచకు వెళ్లే ప్రధాన రహదారిపైకి నీరు చేరింది. మందలపల్లి, గున్నెపల్లి గ్రామాల వద్ద ఖమ్మం– దేవరపల్లి జాతీయ రహదారిపై నుంచి నీరు ప్రవహించింది. అశ్వారావుపేట, ములకలపల్లి, పాల్వంచ మండలాల్లో ప్రాథమిక అంచనా ప్రకారం 1,600 ఎకరాల్లో మినుము, 1,500 ఎకరాల్లో వరికి నష్టం జరిగినట్లు అంచనా వేశారు. పలు చోట్ల ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయి.ములకలపల్లి మండలంలో పాములేరు వాగుపై నిర్మించిన తాత్కాలిక రహదారి కొట్టుకుపోయింది. తాళ్లపాయి గ్రామంలోకి నీరు రావడంతో 25 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించారు. దమ్మపేట మండలం దురదపాడుకు చెందిన నాగమణి పొలం వద్దకు వెళ్లింది. మళ్లె పూలవాగు పొంగడంతో చెట్టుపైకి ఎక్కింది. స్థానికులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లగా అధికారులని అప్రమత్తం చేశారు. సాయంత్రం రెస్క్యూ అధికారులు ఆమెను రక్షించారు. ములకలపల్లి మండలంలోని మూకుమామిడి ప్రాజెక్టు వరదలో మధు అనే యువకుడు చిక్కుకోగా సహాయక బృందాలు సురక్షితంగా ఒడ్డుకు చేర్చాయి.ఖమ్మం జిల్లాలోని పలు మండలాల్లో విస్తారంగా వానలు కురుస్తున్నాయి. వేంసూరు సత్తుపల్లి, వైరా కల్లూరు మండలాల్లో వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. ఖమ్మం– కొత్తగూడెం ప్రధాన రహదారిలో నీళ్లు నిలిచి వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఏర్పడింది. జన్నారం వద్ద వాగు ప్రవాహంతో రాకపోకలు నిలిపివేశారు. తల్లాడ మండలం రామచంద్రాపురం వద్ద ఏరు ఉద్ధృతితో పది గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వైరా నియోజకవర్గంలో వందలాది ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. పొట్ట దశలో ఉన్న వరి నేలకొరిగి నీటిపాలైంది. మిరప మొక్కలు నేలవాలాయి. ఏన్కూరు, కొణిజర్ల, తల్లాడ మండలాల్లో పత్తి తడిసి పాడయింది. వైరా జలాశయానికి భారీగా వరద వచ్చి చేరుతోంది. మణుగూరు, కొత్తగూడెం, ఇల్లెందు, సత్తుపల్లి సింగరేణి ఉపరితల గనుల్లో బొగ్గు వెలికితీతకు ఆటంకం ఏర్పడింది. గనుల్లో చేరిన వరద నీటిని అధికారులు ఎప్పటికప్పుడు తోడేలా చర్యలు చేపట్టారు.ఎల్‌నినో పరిస్థితిలో వర్షాలులేక ఇబ్బందిపడిన రైతులకు మురసు తుపాను కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. ఏకధాటి వర్షాలకు వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న పంటలు నీటమునిగాయి. చేలల్లో మూడు అడుగుల నీరు చేరిందని, పంట చేతికొచ్చే సమయంలో ప్రకృతి పగబట్టిందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నారు. తుఫాను ప్రభావం, వర్షాల దృష్ట్యా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో సమీక్షించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షం, ప్రాజెక్టుల్లో నీటిమట్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా వర్షాలున్న దృష్ట్యా అధికారులు జాగ్రత్తగా ఉండాలని మంత్రి తుమ్మల ఆదేశించారు.

ఈవీ స్కూటీ తయారీ పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం

సంగారెడ్డి జిల్లాలోని ప్యూర్ ఎనర్జీ ఈవీ కంపెనీలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది

ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.



సంగారెడ్డి జిల్లా కంది సమీపంలో ప్యూర్ ఎనర్జీ ఈవీ పరిశ్రమలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఎలక్ట్రిక్ స్కూటీల తయారీ పరిశ్రమలో తెల్లవారుజామున మంటలు చెలరేగాయి. దీంతో పరిశ్రమలో భారీగా మంటలు ఎగసిపడ్డాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని, మంటలను అదుపు చేస్తున్నారు. ఈ ప్రమాదంలో పరిశ్రమలోని సిబ్బందికి ఎలాంటి ప్రమాదం జరగలేదని అగ్నిమాపక బృందాలు వెల్లడించాయి. అయితే ఈవీ పరిశ్రమలో భారీగా ఆస్తినష్టం జరిగిందని ఫైర్? సర్వీసెస్? సిబ్బంది తెలిపారు.

రాప్తాడు బాలికకు ఆపరేషన్ విజయవంతం: మంత్రి లోకేశ్

రాప్తాడు బాధితురాలికి ఆర్థోపెడిక్ సర్జరీ విజయవంతం

ప్లాస్టిక్ సర్జరీ బృందం కూడా పరిస్థితిని సమీక్ష


ప్రస్తుతం బాలిక పీఐసీయూలో చికిత్స

వైద్య బృందంతో టచ్‌లో ఉన్నామన్న మంత్రి లోకేశ్



ఉన్మాది దాడిలో తీవ్రంగా గాయపడిన రాప్తాడు బాలికకు నిర్వహించిన ఆర్థోపెడిక్ సర్జరీ విజయవంతమైంది. ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. బాలికకు అత్యుత్తమ వైద్యం అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందని ఆయన తెలిపారు.ప్రస్తుతం బెంగళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలికకు వైద్యులు ఆర్థోపెడిక్ సర్జరీ పూర్తి చేశారని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. ఆపరేషన్ థియేటర్‌లోనే ప్లాస్టిక్ సర్జరీ బృందం కూడా బాలిక పరిస్థితిని సమీక్షించిందని తెలిపారు. సర్జరీ అనంతరం బాలికను పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (పీఐసీయూ)కు తరలించారని, ప్రస్తుతం బాలిక క్షేమంగా ఉందని వివరించారు.బాలికకు సాధ్యమైనంత ఉత్తమ వైద్య సంరక్షణ అందించేందుకు వైద్య బృందంతో నిరంతరం టచ్‌లో ఉన్నామని మంత్రి స్పష్టం చేశారు. రాప్తాడుకు చెందిన హేమంత్ అనే వ్యక్తి దాడిలో బాలిక తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. ప్రభుత్వం బాలిక వైద్య ఖర్చులను పూర్తిగా భరిస్తూ, ఆమె ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తోంది.

ముహూరత్ ట్రేడింగ్ సెషన్ డేట్, టైమ్ ఎప్పుడంటే..!



చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగ జరుపుకుంటాం. దేశంలోని చాలా కుటుంబాలు దీనిని కొత్త ప్రారంభాలకు సమయంగా భావిస్తాయి. దీపాలు వెలిగించి పూజలు చేస్తారు. కొంతమంది తమ డబ్బుతో ఏదైనా కొత్తగా ప్రారంభించడం ద్వారా పండుగ జరుపుకుంటారు. స్టాక్ మార్కెట్‌కు సంబంధించి ప్రత్యేక సంప్రదాయం ఉంది. అదే ముహూరత్ ట్రేడింగ్. 2026 దీపావళి సందర్భంగా ఎన్ఎస్ఈ, బీఎస్ఈ ఈ ప్రత్యేక సెషన్‌ను నవంబర్ 8 ఆదివారం నాడు నిర్వహిస్తాయి. షేర్ ట్రేడింగ్ మధ్యాహ్నం 2:20 గంటలకు ప్రారంభమవుతుంది. మధ్యాహ్నం 2:20 నుంచి 3:30 వరకు ట్రేడ్ చేయవచ్చు. క్లోజింగ్ ఆక్షన్ సెషన్ లో భాగం కాని షేర్లకు ఇది ప్రధాన ట్రేడింగ్ విండో. జాబితాలో చేర్చబడిన షేర్ల కోసం సాధారణ ట్రేడింగ్ ముందుగానే మధ్యాహ్నం 3:15 గంటలకు ముగుస్తుంది. ఆ తర్వాత ఆ షేర్లు ప్రత్యేక క్లోజింగ్ ఆక్షన్‌కు వెళ్తాయి. క్లోజింగ్ ఆక్షన్ సెషన్ అంటే.. ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కాంట్రాక్టులు ఉన్న వాటితో సహా కొన్ని షేర్లు, వాటి ముగింపు ధరను నిర్ణయించడంలో సహాయపడటానికి క్లోజింగ్ ఆక్షన్‌కు గురవుతాయి. ఎన్ఎస్ఈ, బీఎస్ఈ ఈక్విటీ ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్‌కు మధ్యాహ్నం 2:20 నుంచి 3:40 గంటల వరకు ప్రత్యేక సెషన్ ఉంటుంది. కొత్తగా లిస్ట్ అయిన, తక్కువగా ట్రేడ్ అయ్యే కొన్ని షేర్లకు కూడా వేర్వేరు విండోలు ఉంటాయి. రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్.. చర్లపల్లి నుంచి ప్రత్యేక రైళ్లు..! దీపావళి రోజు స్టాక్స్ కొంటే కలిసి వస్తుందని కొందరి నమ్మం అంతే. ఈ కొనుగోలుకు వ్యక్తిగత లేదా మతపరమైన ప్రాముఖ్యత ఉండవచ్చు. కానీ ఇది ఒక సాధారణ పెట్టుబడిగానే పరిగణించాలి. కేవలం ఒక శుభ ముహూర్త సమయంలో కొన్నంత మాత్రాన ఒక షేరు విలువ పెరగదని గుర్తుంచుకోవాలి. దీపావళి సందర్భంగా బ్రోకరజీలు పలు స్టాక్స్ ను సూచిస్తాయి. ఏంజెల్ వన్ రీసెర్చ్ రాబోయే 12 నెలల్లో పెట్టుబడిదారులు గమనించాల్సిన ఎనిమిది స్టాక్‌లను గుర్తించింది. వీటిలో ఆర్థిక సేవలు, ఆరోగ్య సంరక్షణ, వినియోగదారుల ఐచ్ఛికాలు, పారిశ్రామిక, రియల్ ఎస్టేట్, రక్షణ రంగాలు ఉన్నాయి. దేశ వృద్ధి అవకాశాలు, మెరుగుపడుతున్న ప్రైవేట్ పెట్టుబడులు, నిలకడైన వినియోగం, కార్పొరేట్ ఆదాయాల పునరుద్ధరణ వల్ల భారతీయ ఈక్విటీలు ప్రయోజనం పొందుతాయని ఏంజెల్ వన్ అంచనా వేస్తోంది. సంపత్ 2083 కోసం ఇది సిఫార్సు చేసిన ఎనిమిది స్టాక్‌లలో ఐసిఐసిఐ బ్యాంక్, నార్తర్న్ ఆర్మ్ క్యాపిటల్, ఆర్తి ఫార్మాల్యాబ్స్, శాంతి గోల్డ్ ఇంటర్నేషనల్, రత్నవీర్ ప్రెసిషన్ ఇంజనీరింగ్, ఇంజనీర్స్ ఇండియా, ఏజీఐ ఇన్ఫ్రా, అపోలో మైక్రో సిస్టమ్స్ ఉన్నాయి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

రెండు రోజుల్లో 5 శాతం పెరిగిన ఐటీసీ స్టాక్..!




బుధవారం ఉదయం ట్రేడింగ్‌లో ఐటీసీ లిమిటెడ్ షేర్లు 3 శాతం పెరిగి రూ. 282కి చేరుకున్నాయి. కంపెనీ 27 రెండవ త్రైమాసిక ఫలితాలపై ఇన్వెస్టర్లు స్పందించడంతో ఈ షేర్లు నిఫ్టీ 50లో అగ్రగామిగా నిలిచాయి. ఈ ఫలితాలలో సిగరెట్ ఆదాయాలు బలహీనంగా ఉన్నప్పటికీ, సిగరెటరేతర ఎఫ్ఎంసీజీ వ్యాపారంలో బలమైన వృద్ధి కనిపించింది. గత సెషన్‌లో 2.8 శాతం పెరిగిన ఐటీసీ షేర్లు తమ లాభాలను మరింత పెంచుకున్నాయి. సిగరెట్ లాభదాయకతపై ఒత్తిడి కొనసాగుతున్నప్పటికీ, సిగరెటరేతర వ్యాపారాలలో బలమైన వృద్ధి కనిపించడంతో పెట్టుబడిదారులు సానుకూలంగా స్పందించారు. ఉదయం 9:41 గంటల సమయంలో ఐటీసీ షేర్లు 3 శాతం పెరిగి రూ. 282 వద్ద ట్రేడయ్యాయి. 2026లో ఇప్పటివరకు ఈ స్టాక్ 24.3 శాతం క్షీణించింది. ఇదే కాలంలో 8.5 శాతం పడిపోయిన నిఫ్టీ 50 కంటే ఇది గణనీయంగా తగ్గింది. కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 3.46 లక్షల కోట్లుగా ఉంది. ఐటీసీ క్యూ2 ఎఫ్‌వై27 ఫలితాల తర్వాత, దాని సిగరెట్, సిగరెటేతర వ్యాపారాల పనితీరులోని వ్యత్యాసాలను బ్రోకరేజ్ సంస్థలైన సిఎల్ఎస్ఏ జేపీమోర్గాన్ ప్రముఖంగా ప్రస్తావించాయి. ఈ స్టాక్ భవిష్యత్తుపై అవి భిన్నమైన అభిప్రాయాలను వ్యక్తం చేశాయి. సిగరెట్ లాభదాయకతలో తీవ్ర క్షీణత ఉన్నప్పటికీ, సిగరెటేతర వ్యాపారాలలో బలమైన వృద్ధిని బట్టి సిఎల్ఎస్ఏ ఒక్కో షేరుకు రూ. 390 లక్ష్య ధరతో తన 'అవుట్‌పెర్ఫార్మ్' రేటింగ్‌ను కొనసాగించింది.చివరలో ఊపందుకున్న స్టాక్ మార్కెట్.. లాభాలతో ముగిసిన షేర్ మార్కెట్.. పన్నుల పెరుగుదల కారణంగా సిగరెట్ ఈబీఐటీ గతేడాదితో పోలిస్తే 27 శాతం తగ్గిందని, అయితే ఈ సంఖ్య తమ అంచనాల కంటే 4 శాతం ఎక్కువగా ఉందని బ్రోకరేజ్ పేర్కొంది. సిగరెట్ అమ్మకాలు అక్రమ వ్యాపారానికి తరలిపోకుండా నిరోధించే లక్ష్యంతో ఐటీసీ చేపట్టిన క్రమబద్ధమైన ధరల పెంపు నిర్ణయం ప్రభావం చూపిందని పేర్కొంది. ఎఫ్ఎంసీజీ వృద్ధి పేపర్‌బోర్డ్‌ల పునరుద్ధరణ, వ్యవసాయ వ్యాపారంలో బలమైన పనితీరు కారణంగా సిగరెటేతర ఆదాయం 18 శాతం, ఎబిట్డా 23 శాతం పెరిగాయని సిఎల్ఎస్ఏ తెలిపింది. జేపీమోర్గాన్ ఒక్కో షేరుకు రూ. 310 టార్గెట్ ప్రైస్ తో తన న్యూట్రల్ రేటింగ్‌ను కొనసాగించింది. ఐటీసీ పోర్ట్‌ఫోలియో పునర్వ్యవస్థీకరణ దశలవారీ ధరల పెంపులు సిగరెట్ లాభదాయకతలో క్షీణతను క్రమంగా తగ్గిస్తాయని జేపీమోర్గాన్ అంచనా వేస్తోంది. ముఖ్యంగా ఆర్ఎస్ఎఫ్‌టీ విభాగంలో మరిన్ని ధరల పెంపులు, నాలుగో త్రైమాసికం నాటికి సిగరెట్ ఈబీఐటీని స్థిరీకరించడంలో సహాయపడగలవని భావిస్తోంది. ఐటీసీ సెప్టెంబర్ త్రైమాసికంలో స్టాండ్‌అలోన్ నికర లాభం గత ఏడాదితో పోలిస్తే 20.1 శాతం తగ్గి రూ. 4,137.12 కోట్లకు చేరినట్లు నివేదించింది. ఏడాది క్రితం ఇదే కాలంలో ఇది రూ. 5,180 కోట్లుగా ఉంది. సిగరెట్-యేతర వ్యాపారాల వృద్ధి, పన్ను పెంపు తర్వాత సిగరెట్ల ధరల పెరుగుదల కారణంగా కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 45 శాతం పెరిగి రూ. 28,317.7 కోట్లకు చేరింది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

ఉద్యోగులకు ఐ ఫోన్ గిఫ్ట్ గా ఇచ్చిన కంపెనీ..!



సాధారణంగా దీపావళికి పలు కంపెనీలు ఉద్యోగులక స్వీట్స్ ఇస్తారు. అలా కాదంటే గిఫ్ట్స్ ఇస్తారు. అయితే ఓ కంపెనీ తమ ఉద్యోగులకు ఏకంగా ఐ ఫోన్లు గిఫ్ట్ గా ఇచ్చింది. ఢిల్లీకి చెందిన ఒక కంపెనీ తన ఉద్యోగులకు దీపావళి గిఫ్ట్ గా ఐఫోన్ 16 స్మార్ట్‌ఫోన్‌లను ఇచ్చి ఆశ్చర్యపరిచింది. న్యూఢిల్లీలోని రోహిణిలో ఉన్న ఈ కంపెనీ ఈ వేడుకలకు సంబంధించిన ఒక వీడియోను తన అధికారిక ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్ట్ చేసింది. ఈ చిన్న వీడియోలో పండుగ వేడుకల్లో భాగంగా ఉద్యోగుల డెస్క్‌లపై ఉంచిన ఐఫోన్ 16 హ్యాండ్‌సెట్‌లు, ఒక్కోటి రిబ్బన్‌తో అలంకరించి ఉండటం కనిపించింది. దీపావళి సమయంలో చాలా కంపెనీలు సాంప్రదాయకంగా ఉద్యోగులకు స్వీట్లు, గిఫ్ట్ హ్యాంపర్‌లు లేదా నిత్యావసర వస్తువులను ఇస్తుంటాయి. ఐఫోన్ గిఫ్ట్ గా ఇవ్వడం సోషల్ మీడియా వైరల్ అవుతోంది. 15-సెకన్ల నిడివి గల ఈ వీడియోలో ఉద్యోగుల డెస్క్‌లపై ఉన్న కంప్యూటర్‌ల ముందు తెలుపు, ఆకుపచ్చ, నీలం, నలుపుతో సహా వివిధ రంగులలో ఉన్న ఐఫోన్‌లు ఉంచి ఉండటం కనిపించాయి. క్లిప్ చివరిలో, పలువురు మహిళా ఉద్యోగులు తమ బహుమతులకు సంతోషంగా స్పందించడం చూడవచ్చు. వీడియోను షేర్ చేస్తూ ఆ పోస్టుకు కంపెనీ "పోటీ లేదు. మీకు ఏమి దొరికింది" అని క్యాప్షన్ పెట్టింది. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ దీపావళికి జెఫరీస్, పిఎల్ వీడియోలను చూసిన తర్వాత అసూయ కలగకుండా ఉండటానికి దీపావళి సమయంలో ఇన్‌స్టాగ్రామ్ వాడటం మానేయాల్సి రావచ్చని పేర్కొన్నారు. మహిళా ఉద్యోగులకు ఐఫోన్‌లు లభించగా, పురుష ఉద్యోగులకు బంగారు నాణేలు ఇచ్చారని మరొకరు కామెంట్ చేశారు. హైదరాబాద్‌లో తగ్గిన టపాసుల అమ్మకాలు.. దీపావళి వేళ కొనుగోళ్లకు దూరంగా వినియోగదారులు.. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

కాన్వా లేఆఫ్స్ షాకింగ్ నిజం మీకొక హెచ్చరిక



ప్రపంచవ్యాప్తంగా పాపులర్ అయిన సాఫ్ట్‌వేర్, గ్రాఫిక్ డిజైనింగ్ సంస్థ కాన్వా ఓ షాకింగ్ న్యూస్ చెప్పింది. తన 13 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నడూ చూడని సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్లు ప్రకటించింది. మొత్తం ఉద్యోగుల్లో సుమారు 22 శాతం మంది ఉద్యోగాలు కోల్పోవచ్చని ఆస్ట్రేలియాకు చెందిన ఈ కంపెనీ సీఈఓ మెలనీ పెర్కిన్స్ తెలిపారు.ఈ భారీ లేఆఫ్స్‌తో కాన్వా సంస్థ స్వరూపమే పూర్తిగా మారిపోనున్నట్లు తెలుస్తోంది. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా కాన్వాలో సుమారు 5700 మంది పనిచేస్తుండగా, వీరిలో 22 శాతం మంది తమ ఉద్యోగాలను కోల్పోనున్నారు. దీనిపై ఉద్యోగులకు పంపిన ఓ ప్రకటనలో సీఈఓ మెలనీ పెర్కిన్స్ కీలక విషయాలు వెల్లడించారు. కంపెనీ పునర్‌వ్యవస్థీకరణ చర్యల వల్ల 1271 మంది ఉద్యోగులపై ప్రభావం పడనుందని తెలిపారు. ూశ్రీంశీ =ఘఎ ఐటీ కంపెనీల పని అయిపోయిందా.. కుప్పకూలుతున్న దిగ్గజ కంపెనీల షేర్లు.. కొంపలు ముంచుతున్న ఏఐ ఈ 1271 మందిలో కొందరు ఉద్యోగాలు కోల్పోవచ్చని, మరికొందరి పదవులు లేదా పనిచేసే ప్రదేశాలు మారవచ్చని ఆమె పేర్కొన్నారు. అయితే, కచ్చితంగా ఎంతమందిని తొలగిస్తున్నారనే విషయాన్ని మాత్రం స్పష్టంగా చెప్పలేదు. టెక్ రంగంలోని ఇతర కంపెనీలు ఎదుర్కొంటున్న సమస్యలనే కాన్వా కూడా ఎదుర్కొంటోంది. ఏఐ వాడకం ద్వారా వేగంగా కొత్త సేవలను తీసుకురాగలుగుతున్నా, దీనికి అయ్యే ఖర్చులు కూడా భారీగా ఉంటున్నాయి. అదే సమయంలో, కొత్త సేవలను ప్రవేశపెడుతున్నా వాటి ద్వారా ఆదాయం రావడానికి ఆలస్యం అవుతోంది. ఏఐ బబుల్ పేలింది! చైనాలో మొదలైంది, తర్వాత ఏంటి మరోవైపు, ఏఐ వాడకంతో తక్కువ మంది ఉద్యోగులతోనే ఎక్కువ పనులు చేయించుకోవడం సాధ్యమవుతోంది. దీంతో కంపెనీలు ఉద్యోగుల సంఖ్యను వేగంగా తగ్గిస్తున్నాయి. ఇప్పుడు ఈ జాబితాలో కాన్వా కూడా చేరింది. "ఈ లేఆఫ్స్ వల్ల ఉద్యోగులకు కలిగే మానసిక వేదన, ఇతర ఇబ్బందులకు నేను చింతిస్తున్నాను. దయచేసి నన్ను క్షమించండి" అని మెలనీ పెర్కిన్స్ తన లేఖలో పేర్కొన్నారు. అంతేకాకుండా, ఉద్యోగం కోల్పోయిన వారికి కనీసం 6 నెలల జీతాన్ని పరిహారంగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఇది మాత్రమే కాకుండా, ఉద్యోగులు ప్రస్తుతం వాడుతున్న మ్యాక్‌బుక్ లేదా ల్యాప్‌టాప్‌ను వారికే ఇచ్చేస్తారు. దీంతో పాటు ఏడాది పాటు లింక్డ్‌ఇన్ ప్రీమియం సబ్‌స్క్రిప్షన్, కెరీర్ కోచింగ్, ఇతర కంపెనీల ఇంటర్వ్యూలకు సిద్ధమవడానికి సహాయం, రెజ్యూమె తయారీలో సాయం అందిస్తారు. ఉద్యోగుల వద్ద ఉన్న కంపెనీ షేర్లను అమ్ముకోవడానికి కనీసం ఏడాది ఆగాలన్న నిబంధనను కూడా తొలగించారు. వీటన్నింటితో పాటు 12 నెలల పాటు మెడికల్ ఇన్సూరెన్స్ కూడా కల్పించనున్నారు.

హైదరాబాదీలకు గుడ్ న్యూస్.. గ్రీన్ ఎస్ఎం క్యాబ్ కి.మీ. కు రూ.9 లే ఛార్జీ..!



క్యాబ్ ఛార్జీతో అల్లాడిపోతున్న హైదరాబాదీలకు శుభవార్త వచ్చింది. వియత్నాం దేశానికి చెందిన గ్రీన్ ఎస్ఎం ఎలక్ట్రిక్ క్యాబ్స్ త్వరలో హైదరాబాద్ ప్రారంభం కానుంది. ఈ క్యాబ్ ప్రయాణిస్తే కిలో మీటర్ కు కేవలం రూ.9 లే వసూలు చేస్తారు. మీరు 10 కిలో మీటర్లు ప్రయాణం చేస్తే కేవలం రూ.90 చెల్లించాల్సి ఉంటుంది. ఇది ఆటో కన్న తక్కువ ఛార్జీ. ఇప్పటికే ఈ సంస్థ ఢిల్లీ ఎన్సీఆర్ ప్రాంతంలో సేవలు అందిస్తోంది. ఇప్పుడు హైదరాబాద్ లో కార్యకలాపాలు విస్తరించేందుకు సిద్ధమైంది. కాగా.. వియత్నాం ఆటోమొబైల్ తయారీ సంస్థ విన్‌ఫాస్ట్ మాతృ సంస్థ అయిన విన్‌గ్రూప్ యాజమాన్యంలోని వియత్నాం మొబిలిటీ సర్వీస్ ప్రొవైడర్ గ్రీన్ ఎస్ఎమ్, భారతదేశంలో కొన్ని నెలల క్రితం తన పూర్తి ఎలక్ట్రిక్ టాక్సీ సర్వీస్ 'గ్రీన్ ఎస్ఎమ్ లిమో'ను ప్రారంభించింది. ఈ సర్వీస్ ప్రారంభంతో,భారత మార్కెట్లోకి ఈ సంస్థ తొలిసారిగా ప్రవేశించింది. వియత్నాం, లావోస్, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్ తర్వాత, గ్రీన్ ఎస్ఎమ్‌కు భారతదేశం ఐదవ అంతర్జాతీయ మార్కెట్‌గా మారడం గమనార్హం. జూన్ లో ఢిల్లీలో ఈ క్యాబ్ సర్వీస్లు మొదటగా స్టార్ట్ చేశారు. భారతదేశంలో పూర్తి ఎలక్ట్రిక్ టాక్సీ సర్వీస్ రావడం ఇది మొదటిసారి కాదు. హర్యానాలోని గురుగ్రామ్‌కు చెందిన రైడ్-హెయిలింగ్ స్టార్టప్ బ్లూస్మార్ట్, జనవరి 2019లో ప్రారంభమై, మొదట ఢిల్లీ-ఎన్సిఆర్‌లో పనిచేసి, ఆ తర్వాత బెంగళూరు, ముంబైలకు విస్తరించింది. అయితే ఆర్థిక అస్థిరత, నాయకత్వ నిష్క్రమణలు, నియంత్రణ విచారణల కారణంగా బ్లూస్మార్ట్ 2025 ఏప్రిల్ మధ్యలో తన కార్యకలాపాలను నిలిపివేసింది. గుడ్ న్యూస్ చెప్పిన టీజీఎస్ ఆర్టీసీ.. టికెట్లపై భారీ రాయితీ ప్రకటన..! గ్రీన్ ఎస్ఎమ్ లిమో ప్రస్తుతం ఢిల్లీలో అందుబాటులో ఉంది. ఇప్పుడు హైదరాబాద్ లో తన సేవలు ప్రారంభించనుంది. ఈ కంపెనీ ప్రీమియం ప్రయాణీకుల రవాణా కోసం ప్రత్యేకంగా నిర్మించిన ఏడు సీట్ల పూర్తి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ అయిన విన్‌ఫాస్ట్ లిమో గ్రీన్ ఉపయోగిస్తోంది. ఈ వాహనం విశాలమైన క్యాబిన్, సున్నా కార్బన్ ఉద్గారాలు,సున్నితమైన ప్రయాణం దీనిని రోజువారీ ప్రయాణాలు, విమానాశ్రయ బదిలీలు, కుటుంబ ప్రయాణాలు, వ్యాపార పర్యటనలకు ఒకే విధంగా అనుకూలంగా చేస్తాయని గ్రీన్ ఎస్ఎమ్ పేర్కొంది. గ్రీన్ ఎస్ఎం ఎలక్ట్రిక్ క్యాబ్స్ ర్యాపిడో, ఓలా, ఉబెర్ గట్టి పోటీ ఉంటుంది. కాగా ఈ సంస్థ హైదరాబాద్ లో కార్లు నడిపేందుకు డ్రైవర్లను కూడా రిక్రూట్ చేసుకోనుంది. 12 గంటు పని చేస్తే నెలకు రూ.35 వేల జీతం ఇవ్వనుంది. ఇందుకు సంబంధించి రిక్రూట్ మెంట్ జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ వియత్నామీస్ మొబిలిటీ సర్వీస్ ప్రొవైడర్ ప్రతి వాహనంలో త్రాగునీరు, వెట్ టిష్యూలు, అవసరమైన సౌకర్యాలను అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొంది. అంతేకాకుండా, ఈ వాహనాలలో సెక్యూర్-టు-సేఫ్ భద్రతా వ్యవస్థను పొందుపరుస్తారు. ఇందులో ఇంటీరియర్, ఎక్స్‌టీరియర్ కెమెరాలు, ఏఐ-ఆధారిత పర్యవేక్షణ సాంకేతికత, డ్రైవర్లు, ప్రయాణీకుల కోసం అత్యవసర సహాయ బటన్లు ఉంటాయి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

బెంగళూరు వాసులకు షాక్.. భారీగా పెరిగిన బస్ ఛార్జీలు..!



కర్ణాటక ప్రభుత్వం బుధవారం నాడు రాష్ట్రంలోని నాలుగు ప్రభుత్వ రవాణా సంస్థల బస్సు ఛార్జీలను పెంచింది. ఈ కొత్త ఛార్జీలు బుధవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి. కర్ణాటక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో సగటున 23 శాతం, బెంగళూరు మెట్రోపాలిటన్ రవాణా సంస్థ లో 33 శాతం నుంచి 35 శాతం వరకు ఛార్జీలు పెంచాయి. రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అతుల్ కుమార్ తివారీ నేతృత్వంలోని 'పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఫేర్ రెగ్యులేటరీ కమిటీ' మూడు రవాణా సంస్థలకు 25 శాతం, దీమీజకి 40 శాతం ఛార్జీల పెంపును సిఫార్సు చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. పీటీఏఫ్ఆర్సీ సిఫార్సు చేసిన 45 శాతం పెంపుతో పోలిస్తే ప్రస్తుతం అమలు చేసిన పెంపు తక్కువగానే ఉంది. ఈ నాలుగు సంస్థల బోర్డులు 90 శాతం వరకు ఛార్జీలను పెంచాలని కోరినట్లు తెలిసింది. అయితే ప్రభుత్వం మాత్రం తక్కువ స్థాయిలోనే పెంచింది. బెంగళూరు మెట్రోపాలిటన్ రవాణా సంస్థ సాధారణ బస్సుల్లో రెండు కిలోమీటర్ల వరకు ప్రయాణానికి ఛార్జీ రూ. 4, రెండు నుంచి నాలుగు కిలోమీటర్ల వరకు రూ. 6 చొప్పున పెరిగాయి. గరిష్టంగా రూ. 12 వరకు పెంచారు. కెంపెగౌడ బస్ స్టేషన్ నుంచి శివాజీనగర్‌కు వెళ్లే ఛార్జీ రూ. 12 నుంచి రూ. 18కి, బనశంకరికి వెళ్లే ఛార్జీ రూ. 23 నుంచి రూ. 35కి పెరిగింది. బెంగళూరు వాసులకు గుడ్ న్యూస్ చెప్పిన సౌత్ వెస్టర్న్ రైల్వే.. నవంబర్ 1న వందే భారత్ స్లీపర్ ట్రై ఎయిర్ కండిషన్డ్ 'వజ్ర' సర్వీసుల్లో 6 కిలోమీటర్ల వరకు రూ. 5, ఆరు నుంచి 18 కిలోమీటర్ల వరకు రూ. 10, గరిష్టంగా రూ. 15 వరకు ఛార్జీలు పెరిగాయి. సెంట్రల్ సిల్క్ బోర్డ్ నుంచి హెబ్బాల్‌కు వెళ్లే ఛార్జీ రూ. 55 నుంచి రూ. 65కి పెరిగింది. ధరలు పెంచినప్పటికీ ఈ సంస్థలు నష్టాల్లోనే ఉంటాయని ఈ పెంపు ద్వారా నష్టాలను దాదాపు 25 శాతం వరకు తగ్గించవచ్చని రవాణా శాఖ మంత్రి తెలిపారు. ఈ రవాణా సంస్థలు మొత్తం 26,125 బస్సులను నడుపుతున్నాయి. వీటిలో 1,02,646 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. ప్రతిరోజూ దాదాపు 1.24 కోట్ల మంది ప్రయాణికులు వీటిలో ప్రయాణిస్తుండగా, వారిలో సుమారు 74.40 లక్షల మంది మహిళలు 'శక్తి' పథకం కింద ఉచితంగా ప్రయాణిస్తున్నారు. ఛార్జీల పెంపు సాధారణ, ఎక్స్‌ప్రెస్, సుదూర ప్రాంతాలకు వెళ్లే బస్సులు, విమానాశ్రయ సర్వీసులన్నింటికీ వర్తిస్తుందని తెలిపారు. ప్రయాణ దూరానికి అనుగుణంగా సాధారణ బస్సు ఛార్జీలు గరిష్టంగా రూ. 9 వరకు పెరగనున్నాయి. గతంలో జనవరి 2025లో ఛార్జీలను సవరించినప్పుడు నార్త్ వెస్ట్రన్ కర్ణాటక రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ కళ్యాణ కర్ణాటక రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ సంస్థలు 33 శాతం పెంపును, అలాగే దీమీజ సంస్థ 42 శాతం పెంపును కోరాయని.. అయితే ప్రభుత్వం 15 శాతం పెంపునకు మాత్రమే ఆమోదం తెలిపింది. డీజిల్ ధరల పెరుగుదల, విడిభాగాలు, బస్సుల నిర్వహణ వ్యయం పెరగడం, అలాగే రవాణా సంస్థల ఉద్యోగుల వేతన సవరణ అవసరం వంటి కారణాల వల్ల ఈ ఛార్జీల పెంపు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ నాలుగు రవాణా సంస్థలకు కలిపి ఏటా సుమారు రూ. 2,000 కోట్ల నష్టం వస్తోందని, సంస్థల ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడేందుకు ఎప్పటికప్పుడు ఛార్జీలను సవరించడం అవసరమని రవాణా శాఖ మంత్రి చెప్పారు. =వఎశీఎఎవఅఎవఎ టశీతీ ఎశీబ దీవఅస్త్రుశ్రీబతీబ నుంచి హైదరాబాద్‌కు 2 గంటలు.. చెన్నైకి 73 నిమిషాలు! బుల్లెట్ ట్రైన్ కారిడార్లకు ఆమోదం.. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.



గేమింగ్ రంగంలోకి సూపర్ స్టార్ మహేశ్ బాబు..

'టేక్‌డౌన్: జెనెసిస్'తో కొత్త ప్రయాణం!

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేశ్ బాబు మరో కొత్త రంగంలోకి అడుగుపెట్టారు. ఇప్పటివరకు వెండితెరపై తన నటనతో ప్రేక్షకులను అలరిస్తున్న ఆయన.. ఇప్పుడు గేమింగ్ పరిశ్రమలోనూ తనదైన ముద్ర వేసేందుకు సిద్ధమయ్యారు. ముంబైకి చెందిన ప్రముఖ ఇంటరాక్టివ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థ షార్ట్ గన్ గేమ్స్‌లో వ్యూహాత్మక పెట్టుబడిదారుగా చేరారు. ఈ భాగస్వామ్యంతో మహేశ్ బాబు వ్యాపార ప్రయాణంలో మరో ఆసక్తికరమైన అధ్యాయం మొదలైంది. సినిమాలతో పాటు వ్యాపార రంగాలపైనా ఆసక్తి చూపించే మహేశ్ బాబు.. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న గేమింగ్ పరిశ్రమలోకి రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కొత్త భాగస్వామ్యం ద్వారా గేమింగ్ రంగంలో తన ఉనికిని చాటుకోవాలని ఆయన భావిస్తున్నట్లు తెలుస్తోంది. మహేశ్ బాబు పెట్టుబడిదారుగా చేరిన షార్ట్ గన్ గేమ్స్ సంస్థ 'టేక్‌డౌన్: జెనెసిస్' పేరుతో ఓ యాక్షన్ అడ్వెంచర్ గేమ్‌ను అభివృద్ధి చేయనుంది. ఈ గేమ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ప్రస్తుతం వెల్లడికాలేదు. గేమ్ కథాంశం, ప్రత్యేకతలు, ఏయే వేదికల్లో అందుబాటులోకి వస్తుంది, విడుదల తేదీ వంటి అంశాలపై సంస్థ ఇంకా అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. అలాగే ఈ సంస్థలో మహేశ్ బాబు ఎంత మొత్తాన్ని పెట్టుబడిగా పెట్టారనే వివరాలను కూడా వెల్లడించలేదు. ఆయన ఈ ప్రాజెక్టులో వ్యూహాత్మక పెట్టుబడిదారుగా భాగస్వామ్యం కావడం మాత్రమే ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం. మహేశ్ బాబు ఇప్పటికే సినిమాలతో పాటు పలు వ్యాపార కార్యక్రమాల్లోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. ఇప్పుడు గేమింగ్ రంగంలోకి అడుగుపెట్టడం ఆయన వ్యాపార ఆసక్తులకు మరో ఉదాహరణగా నిలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా గేమింగ్ పరిశ్రమకు ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో ఈ రంగంలో పెట్టుబడులు పెట్టడం ఆసక్తికరమైన పరిణామంగా మారింది.ముఖ్యంగా ప్రముఖ సినీ నటుడు ఈ ప్రాజెక్టులో భాగస్వామి కావడంతో 'టేక్‌డౌన్: జెనెసిస్'పై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగే అవకాశం ఉంది. అయితే గేమ్ విజయానికి దాని కథ, రూపకల్పన, ఆటగాళ్లకు అందించే అనుభూతి వంటి అంశాలు కీలకం కానున్నాయి. సూపర్ స్టార్ కొత్త రంగంలోకి అడుగుపెట్టారనే వార్తతో అభిమానులు ఆసక్తిగా స్పందిస్తున్నారు. ఇప్పటివరకు సినిమాల్లో మాత్రమే చూసిన మహేశ్ బాబు పేరు ఇప్పుడు గేమింగ్ ప్రపంచంలోనూ వినిపించనుంది. ఈ భాగస్వామ్యం ద్వారా ఆయనకు ఎలాంటి ఫలితాలు వస్తాయి? 'టేక్‌డౌన్: జెనెసిస్' గేమ్ ఎప్పుడు విడుదలవుతుంది? అందులో మహేశ్ బాబు భాగస్వామ్యం ఏ స్థాయిలో ఉండనుంది? అనే ప్రశ్నలకు సంస్థ నుంచి వచ్చే తదుపరి ప్రకటనలతో సమాధానాలు లభించనున్నాయి.

హ్యాట్రిక్ కొట్టేందుకు సిద్ధమైన సూర్య..

'సీన్'పై భారీ అంచనాలు!



2026 సంవత్సరం కోలీవుడ్ స్టార్ హీరో సూర్య కెరీర్‌కు గోల్డెన్ పీరియడ్‌లా మారిపోయింది. దాదాపు దశాబ్ద కాలంగా బాక్సాఫీస్ వద్ద సరైన విజయాలు లేక ఇబ్బంది పడిన సూర్య, ఈ ఏడాది ఏకంగా రెండు బ్లాక్‌బస్టర్ హిట్‌లతో తన సత్తా చాటారు. 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాలతో రూ. 500 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి సరికొత్త జోరుమీదున్న సూర్య, ఇప్పుడు తన మూడో సినిమా 'సీన్'తో హ్యాట్రిక్ విజయం సాధించేందుకు సిద్ధమవుతున్నారు. నవంబర్ 6న విడుదల కానున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. గత కొద్ది సంవత్సరాలుగా 'ఎన్‌జీకే', 'కంగువ' వంటి సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో సూర్య కథల ఎంపికపై తీవ్ర విమర్శలు వచ్చాయి. అయితే, వాటి నుంచి పాఠాలు నేర్చుకున్న ఆయన ఈ ఏడాది పూర్తిగా భిన్నమైన కథలతో ప్రేక్షకుల ముందుకు వచ్చి అదరగొట్టారు. మొదట ఆర్‌జే బాలాజీ దర్శకత్వం లో వచ్చిన ఫాంటసీ సోషల్ డ్రామా 'కరుప్పు' సినిమాతో సూర్యకు భారీ బ్రేక్ లభించింది. చట్టంలోని లూప్‌హోల్స్‌ను ప్రశ్నిస్తూనే, కమర్షియ ల్ హంగులతో తెరకెక్కిన ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు రూ. 300 కోట్లు వసూలు చేసి ఆయన కెరీర్‌లోనే బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచింది. ఆ తర్వాత తెలుగు దర్శకుడు వెంకీ అట్లూరితో కలిసి సూర్య చేసిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రం కుటుంబ ప్రేక్షకులను విశేషంగా ఆక ట్టుకుంది. వయసులో తేడా ఉన్న ప్రేమకథాం శంతో తెరకెక్కిన ఈ చిత్రం ఎలాంటి భారీ యాక్షన్ సీన్లు లేకుండా కేవలం బలమైన భావోద్వేగాలు, చక్కని హాస్యంతో బాక్సాఫీస్ వద్ద రూ. 209 కోట్లకు పైగా వసూలు చేసింది. తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సినిమా ఘన విజయం సాధించడం విశేషం. ఇలా ఈ రెండు సినిమాల ద్వారా సూర్య తన బాక్సాఫీస్ స్టామినా ఏంటో మరోసారి నిరూపించారు. ఇప్పుడు మలయాళంలో 'రోమాంచం', 'ఆవేశం' వంటి విభిన్న చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న జితూ మాధవన్ దర్శకత్వంలో సూర్య నటిస్తున్న తాజా చిత్రం 'సీన్'. నజ్రియా నజీమ్, నాస్లెన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. విభిన్నమైన కథాంశాలతో దూసుకుపోతున్న సూర్య, ఈసారికూడా విజయం సాధించి 2026ను తన నామ సంవత్సరంగా మార్చుకుంటారా లేదా అనేది నవంబర్ 6న తేలనుంది.

మమితా బైజు అసలు పేరు ఏంటో తెలుసా..? ఓ మిస్టేక్ వల్ల ఈ పేరు వచ్చిందట!



మమితా బైజు.. ఇప్పుడు సౌత్‌ఇండియాలో ఈ పేరు ఒక సంచలనం. ప్రేమలు మూవీతో మలయాళీలతో పాటు తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న ఈ బ్యూటీ.. ఆ తర్వాత వరస సినిమాలతో దూసుకెళ్తోంది. ఇటీవల విశ్వనాథ్ అండ్ సన్స్, బెల్లెహోమ్ కుటుంబం యూనిట్‌తో భారీ విజయాలను అందుకుంది. ఈ ఏడాదిలో అత్యధిక హిట్లు అందుకున్న దక్షిణాది బ్యూటీ మమితనే. తాజాగా ఈ బ్యూటీ ఓ ఆసక్తికర విషయాన్ని పంచుకుంది. ఇండస్ట్రీ మొత్తం మార్మోగుతున్న మమిత అనే పేరు..తనది కాదని..ఓ పొరపాటు వల్ల అసలు పేరు మారిపోయి ఈ పేరు స్థిరపడిందని వెల్లడించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మమిత మాట్లాడుతూ... 'నేను పుట్టినప్పుడు అమ్మనాన్నలు పెట్టిన పేరు నమిత. కానీ బర్త్ సర్టిఫికెట్ నమోదు చేసే సమయంలో జరిగిన పొరపాటు వల్ల 'నమిత' కాస్తా 'మమిత'గా రాశారు. ఈ విషయాన్ని మా వాళ్లు నాలుగైదేళ్ల వరకు గమనించలేదు. చివరికి నన్ను స్కూల్‌లో జాయిన్ చేసినప్పుడు సర్టిఫికెట్‌లో పేరు చూసి షాక్ అయ్యారు. కాకపోతే అప్పటికే చాలా ఏళ్లు గడిచిపోవడంతో చేసేదేమీ లేక వాళ్లకి ఇష్టం లేకున్నా ఆ పేరునే కొనసాగించారు. అలా నా పేరు నమిత నుంచి మమితగా మారిపోయింది' అని మమిత చెప్పుకొచ్చింది.

ఓటీటీలో 'రణబాలి'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?

విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన తాజా చిత్రం 'రణబాలి'. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా అక్టోబర్ 16న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం మిక్స్‌డ్ టాక్ సొంతం చేసుకుంది. బాక్సాఫీస్ వద్ద కూడా వసూళు ఫర్వాలేదనిపించింది. కాగా, ఈ సినిమా ఇప్పుడు ఓటీటీ విడుదలకు సిద్ధమైంది.



విడుదల తేదీపై సందేహాలు 'రణబాలి' నెట్‌ఫ్లిక్స్ వేదికగా ప్రేక్షకులను అలరించనుంది. ఈ నెల 13 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయాన్ని నెట్‌ఫ్లిక్స్ ఇటీవలే అధికారికంగా ప్రకటించినప్పటికీ.. ఆ తర్వాత ఆ పోస్టును తొలగించింది. దీంతో సినిమా ఓటీటీ విడుదల తేదీపై సందేహాలు నెలకొన్నాయి. నెట్‌ఫ్లిక్స్ ప్రకటించిన తేదీనే సినిమా స్ట్రీమింగ్ అవుతుందా? లేక విడుదల తేదీలో మార్పులు ఉంటాయా? అన్నది ఆసక్తికరంగా మారింది. దీనిపై ఓటీటీ సంస్థ నుంచి మరో సారి స్పష్టత రావాల్సి ఉంది. 1876--78 మధ్యకాలంలో మద్రాసు ప్రెసిడెన్సీలో వచ్చిన భయంకరమైన కరువు నేపథ్యంలో ఈ సినిమా సాగుతుంది. మద్రాసుకు కొత్తగా వచ్చిన కమిషనర్(ఆర్నాల్డ్ వోస్లూ)..అధికారులకు కొత్త కండీషన్ పెడతారు. ఇక్కడ పండించిన ప్రతి గింజా బ్రిటన్‌కు వెళ్లాల్సిందేనని ఆదేశిస్తాడు. ఎదురు తిరిగిన వాళ్లను దారుణంగా చంపేస్తాడు. ధాన్యాన్ని దేశం దాటించడానికి రైల్వే పనులు ప్రారంభిస్తాడు. కరువు సృష్టించి.. అక్కడ ప్రజలను పనికి వచ్చేలా చేస్తాడు. ఈ విషయం రాయలసీమ ప్రాంతానికి చెందిన పాలెగాడు సింగనమల బొబ్బిలి రణబాలి (విజయ్ దేవరకొండ) దృష్టికి వెళ్తుంది. భద్రమల్లన్న స్వామి ఆయుష్షుతో పెరిగిన రణబాలి.. బ్రిటీష్ పాలకులకు ఎలా ఎదురుదిరిగాడు? తినడానికి తిండిలేక అతి భయంకరమైన కరువుతో బాధపడుతున్న ప్రజలకు ఎలా అండగా నిలిచాడు? కరువుకు కారణమైన మద్రాసు కమిషనర్‌ని ఎలా అంతం చేశాడు? ఈ కథలో జయమ్మ(రష్మిక) పాత్ర ఏంటి? అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

షారుఖ్ ఖాన్ 'కింగ్' సంచలనం..

విడుదల ముందే రూ. 800 కోట్ల భారీ బిజినెస్!

బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'కింగ్' తెరపైకి రాకముందే బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టిస్తోంది. టాలెంటెడ్ డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం డిసెంబర్ 24, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. అయితే, సినిమా థియేటర్లోకి రాకముందే ప్రీ-రిలీజ్ బిజినెస్ పరంగా భారీ వసూళ్లను రాబట్టి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. ఇటీవల విడుదలైన 'తు మిలా జాయే' సాంగ్ టీజర్, రొమాంటిక్ విజువల్స్, యాక్షన్ సీక్వెన్సులు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకోవడంతో సినిమాపై అంచనాలు తారాస్థాయికి చేరాయి. పలు మీడియా నివేదికల ప్రకారం.. 'కింగ్' సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్, థియేట్రికల్ డిస్ట్రిబ్యూషన్, ఓవర్సీస్ రైట్స్, మ్యూజిక్ అలాగే శాటిలైట్ లేదా టెలివిజన్ హక్కుల ద్వారా దాదాపు రూ. 800 కోట్లకు పైగా ప్రీ-రిలీజ్ బిజినెస్ లావాదేవీలను పూర్తి చేసుకున్నట్లు తెలుస్తుంది. ఈ భారీ డీల్స్ కారణంగా బాలీవుడ్ చిత్రసీమలో ఈ ప్రాజెక్ట్ అత్యంత భారీ క్రేజ్ సంపాదించుకున్న చిత్రంగా నిలిచింది. ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ పెట్టిన నిర్మాణ వ్యూహం కూడా హాట్ టాపిక్ అయింది. 'కింగ్' సినిమా అంచనా బడ్జెట్ దాదాపు రూ. 350 కోట్ల నుండి రూ. 450 కోట్ల వరకు ఉంటుందని సమాచారం. అంటే సినిమా విడుదలకు ముందే తన నిర్మాణ ఖర్చును సులభంగా అధిగమించడమే కాకుండా, పెట్టిన పెట్టుబడికి దాదాపు రెట్టింపు లాభాలను ప్రీ-రిలీజ్ డీల్స్ ద్వారా వెనక్కి రాబట్టినట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో షారుఖ్ ఖాన్ తో పాటు

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040